
www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
09 జూలై 2023
సంపుటి:1 సంచిక:259

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## నిలిచిన అమర్‌నాథ్ యాత్ర

చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు

2లో




# కేసీఆర్ సర్కార్ అవినీతిలో కూరుకుపోయింది

## దర్యాప్తు సంస్థలన్నీ కేసీఆర్ కుటుంబంపై దృష్టిపెట్టాయి

**తెలంగాణ బ్యూరో - విశాల భారతి :** ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కార్ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని ప్రధాని మోడీ సంచలన ఆరోపణలు చేశారు. ఆయన అవినీతిపై దర్యాప్తు సంస్థలు ఇప్పటికే దృష్టి పెట్టాయని ప్రధాని సంచలన వ్యాఖ్యలు చేశారు. యావత్ తెలంగాణ ప్రజలు ఆయన అవినీతిని గమనిస్తున్నారని, అందుకే బీఆర్ఎస్ సర్కార్ ప్రజలను దృష్టి మళ్ళించడానికి కొత్తకొత్త విధానాలను తెరమీదకు తీసుకువస్తోందని మోడీ ఘాటుగా స్పందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్

..మిగతా 2 లో



### జాతీయ పార్టీలోకి బండి సంజయ్

**డిల్లీవిశాల భారతి:** దేశంలోని వివిధ రాష్ట్రాల అధ్యక్షులను తొలగించిన బీజేపీ జాతీయ నాయకత్వం వారికి నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తీసుకుంది. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు నడ్డా నియామక ఉత్తర్వులు విడుదల

..మిగతా 2 లో

### దేశంలో అత్యంత అవినీతి సర్కార్ బీఆర్ఎస్‌ది.. అది ఢిల్లీ వరకు పాకింది

కేసీఆర్ చేసేది నాలుగు పనులే..

మోడీని తిట్టడం, అవినీతి, ఆర్థిక వినాశనం, కుటుంబ పాలన సాగించడం

తెలంగాణకు విఘాతంగా కాంగ్రెస్, బీఆర్ఎస్

వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలను సాఫ్ చేస్తాం.. ప్రధాని మోడీ



## 20 వేల కోట్లతో కోమోటివ్ ఫ్యాక్టరీ గుజరాత్‌కు

### రూ.520 కోట్ల రిపేర్ షాపు తెలంగాణకా?

### ప్రధాని మోడీపై మంత్రి కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్ - విశాలభారతి:** ఉద్యోగం అడిగితే పకోడీలు వేసుకోమన్న ప్రధాని.. ఇప్పుడు యువత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ ఆక్షేపించారు. తొమ్మిదేళ్లలో దేశ యువత కోసం చేసిన ఒక్క మంచి పనైనా సభలో ప్రధాని మోదీ చెప్పితే బాగుండేదన్నారు. హనుమకొండలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభలో ప్రధాని మోదీ ప్రసంగంపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రూ.20వేల కోట్ల లోకోమోటివ్ ఫ్యాక్టరీ గుజరాత్కు.. రూ.520 కోట్ల రిపేర్ షాపు తెలంగాణకా

..మిగతా 2 లో



## హనీ ట్రాప్లో డీఆర్డీఓ సైంటిస్ట్..

- పాక్' మహిళకు అత్యంత రహస్య క్షిపణి సమాచారం
- వెలుగులోకి వచ్చిన సంచలన విషయాలు

2లో



## రాహుల్ జీ థ్యాంక్యూ

### రాజశేఖర్ రెడ్డిని మీ గుండెల్లో పెట్టుకున్నందుకు కృతజ్ఞతలు: వైఎస్ షర్మిల

**ఆంధ్రప్రదేశ్ - విశాలభారతి:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆయనకు నివాళులు అర్పించారు. వైఎస్సార్ దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడని రాహుల్ గాంధీ ట్విటర్ వేదికగా తెలిపారు. వైఎస్సార్ చిరస్మరణీయ నేత అని ట్వీట్లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేసిన ట్వీట్పై వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా స్పందించారు. తన తండ్రి పట్ల ఎంతో ప్రేమాభిమానాలతో స్పందించిన రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె సైతం వైఎస్సార్ గురించి ట్వీట్ చేశారు. ప్రజాసేవ కోసం నిబద్ధతతో పని చేసిన కాంగ్రెస్ నేత వైఎస్సార్ అని పేర్కొన్నారు. చివరి క్షణం వరకు వైఎస్సార్ ప్రజాసేవలోనే గడిపారని గుర్తు చేసుకున్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని.. తన తండ్రి నమ్మారని ట్విటర్ వేదికగా వెల్లడించారు. నాడు వైఎస్ అమలు చేసిన పథకాలే.. ఈ రోజుకూ దేశవ్యాప్తంగా సంక్షేమ పాలనకు

..మిగతా 2 లో

## మహనీయుడు డాక్టర్ వైయస్సార్

### -సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్-విశాల భారతి:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చూపించిన మార్గంలో.. ఆయన వేసిన బాటలో కాంగ్రెస్ నాయకులు పనిచేయాలి.ఈనాటి సమాజానికి కావలసిన అవసరాలను ఆనాడే గుర్తించిన డాక్టర్ వైయస్సార్.పేదలకు ఇందిరమ్మ ఇల్లు, మెరుగైన వైద్యం కల్పించడానికి ఆరోగ్యశ్రీ, ఉన్నత చదువులు చదువుకోవడానికి ఫీజు రియంబర్స్మెంట్, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీడు భూములను సస్యశ్యామలం చేయడానికి నదీ జలాలు తీసుకురావాలన్న ఉద్దేశంతో ప్రారంభించిన జిల్లా యజ్ఞం ఇరిగేషన్ ప్రాజెక్టులు ఇలా అనేక కార్యక్రమాలు ముందు చూపుతో చేసిన మహనీయుడు డాక్టర్ వైయస్సార్, చదువుకున్న విద్యార్థులందరికీ ఉద్యోగాలు రావాలని హైదరాబాదును ఉపాధి మార్గంగా అభివృద్ధి చేసి ,హైటెక్ సిటీని మరింత అభివృద్ధి చేసి సాఫ్ట్వేర్ రంగాన్ని తీసుకొచ్చారు. హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు వేయడంతోపాటు అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం చేసి యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేందుకు పరిశ్రమలు రావడానికి పునాదులు వేసిన దార్శనికుడు,రాష్ట్రంలో విద్యార్థులకు సాంకేతిక విద్య అందించాలని ట్రిబుల్ ఐటీ ని తీసుకువచ్చిన వైయస్సార్. వైయస్సార్ ఆలోచనపరంగా కలుద్దాం.. నడుద్దాం... కలిసి ప్రయాణం చేద్దాం. రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయాలన్న వైయస్సార్ చివరి కోరికను నెరవేర్చడానికి మనందరం కష్టపడుదాం అన్నారు.





కేసీఆర్ పాలనలో ఎక్కడ చూసినా

## కుంభకోణాలే..

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్..

2లో

# కేసీఆర్ పాలనలో ఎక్కడ చూసినా కుంభకోణాలే..

**పెద్దపెల్లి-విశాల భారతి:**

అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలే ఎన్టీపిసి ,రామగుండం ఫ్యాక్టరీలో పర్మనెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగులను మోసం చేసి వందల కోట్ల కుంభకోణానికి పాల్పడుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్టీపిసి, ఆర్ఎఫ్ సిఎల్ ఉద్యోగ నియామకాల్లో అవకతవకల్లో అధికార పార్టీ నేతల ప్రమేయం ఉందన్నారు.వందలాది మంది అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ కేసీఆర్ పాలనలో ఎక్కడ చూసినా కుంభకోణాలు,భూకబ్జాలు, దౌర్జన్యాలు,దోపిడీలు కొనసాగుతున్నాయని తెలిపారు. అధికార పార్టీ నేతలు కుంభకోణంలో ఉండడం ప్రజల దౌర్భాగ్యమన్నారు.సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో ఆంధ్రా పెట్టుబడిదారులకే కాంట్రాక్టులన్నీ దక్కుతున్నాయని,తెలంగాణ కోసం కొట్లాడిన యువత ఇప్పటికీ ఆంద్రోళ్ల చేతిలో దోపిడీకి గురవుతున్నారన్నారు.సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని ధర్నాలు చేసిన పాలకులు పట్టించుకోవడం లేదన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్ కు రాకుండానే నెలకు ₹3,36,000 జీతం తీసుకుంటున్నారన్న ఆయన నిత్యం శ్రమ దోపిడీకి గురవుతూ, పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులకు మాత్రం రోజకు రూ.300 కూడా సంపాదించడం లేదన్నారు.

# జాతీయ పార్టీలోకి బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

చేశారు. కొత్తగా జాతీయ కార్యవర్గ సభ్యులుగా తీసుకున్న వారిని తెలంగాణ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్, ఏపీకి చెందిన సోము వీర్రాజు, హిమాచల ప్రదేశ్ కు చెందిన సురేష్ కశ్యప్, బీహార్ కు చెందిన సంజయ్ జైశ్వాల్, పంజాబ్ కు చెందిన అశ్విని శర్మ, జార్ఖండ్ కు చెందిన దీపక్ ప్రకాష్, రాజస్థాన్ కు చెందిన సతీష్ పునియాలతో పాటు చత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన సీనియర్ నాయకులు విష్ణు దేవ్ సాయి, కిరోడీ లాల్ మీనాలకు జాతీయ కార్యవర్గంలో స్థానం కల్పించారు.

# హనీ ట్రాప్లో డీఆర్డీఓ సైంటిస్ట్

**విశాలభారతి నేషనల్ బ్యూరో:**

పాక్ నిఘా ఏజెంట్ వలపు వలలో పడి.. భారత రక్షణ రంగానికి చెందిన అత్యంత రహస్య క్షిపణి సమాచారాన్ని చేరవేసి మేలో అరెస్టైన డీఆర్డీఓ శాస్త్రవేత్త ప్రదీప్ కురుల్కర్పై.. యాంటీ టెర్రరిజం స్క్వాడ్ 1,837 పేజీల ఛార్జ్‌షీటు దాఖలు చేసింది. ఇందులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాకిస్థాన్ నిఘా ఏజెంట్ వలపు వలలో పడిన ఆయన.. ఆమెకు అత్యంత రహస్య విషయాలు పంపినట్లు పోలీసులు తెలిపారు.

**ఛార్జ్‌షీట్‌లో ఉన్న వివరాల ప్రకారం..**

ప్రదీప్ కురుల్కర్ మహారాష్ట్రలోని పుణెలో ఉన్న రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ డీఆర్డీవో ల్యాబ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు గతేడాది 'జారా దాస్‌గుప్తా' పేరుతో ఒక మహిళ పరిచయమైంది. తానో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అని.. యూకేలో పనిచేస్తున్నానని ప్రదీప్ను నమ్మించింది. ఆ తర్వాత ఆయనకు అశ్లీల వీడియోలు, మెసేజ్‌లు పంపి దగ్గరైంది. వీరిద్దరూ వాట్సాప్‌లో వాయిస్, వీడియో కాల్స్ కూడా చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఆమెకు ఆకర్షితుడైన ప్రదీప్.. భారత క్షిపణి వ్యవస్థకు చెందిన అత్యంత రహస్య సమాచారం, రక్షణ రంగ ప్రాజెక్టుల గురించి సమాచారం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. డ్రోన్లు, క్షిపణులు, బ్రహ్మోస్, అగ్ని క్షిపణి లాంఛర్లు, యూసీవీ, మిలిటరీ బ్రిడ్జింగ్ సిస్టమ్ వంటి పలు రక్షణ రంగ ప్రాజెక్టుల గురించి వీరిద్దరూ చాటింగ్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తెలిసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి తన వ్యక్తిగత ఫోన్లో ఉన్న సమాచారాన్ని ప్రదీప్ ఆమెకు పంపినట్లు తేలింది. 2022 జూన్ నుంచి డిసెంబరు మధ్య వీరిద్దరూ చాటింగ్ చేసుకున్నట్లు ఛార్జ్‌షీట్‌లో ఏటీఎస్ పోలీసులు పేర్కొన్నారు. ప్రదీప్ కార్యకలాపాలపై అనుమానం రావడం వల్ల.. డీఆర్‌డీఓ అంతర్గత దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తు విషయం తెలియగానే ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రదీప్.. జారా ఫోన్ నంబరును బ్లాక్ చేసినట్లు తెలిసింది. అనంతరం ఆయనకు మరో భారతీయ నంబర్ నుంచి 'మీరు నా నంబర్ను ఎందుకు బ్లాక్ చేశారు?' అని మెసేజ్ వచ్చింది. అధికారిక షెడ్యూళ్లు, లొకేషన్లకు సంబంధించిన కీలక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని తెలిసినా.. ప్రదీప్ ఆ విషయాలను జారాకు చేరవేసినట్లు యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అధికారులు దర్యాప్తులో గుర్తించారు. ఐపీ అడ్రస్ ద్వారా జారా నంబరును ట్రేస్ చేయగా.. పాకిస్థాన్ నుంచి చాట్ చేసినట్లు తెలిసింది. ఆమె పాక్ నిఘా సంస్థకు చెందిన ఏజెంట్‌గా గుర్తించిన అధికారులు.. ఈ ఏడాది మే 3వ తేదీన ప్రదీప్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం ప్రదీప్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

# రాహుల్ జీ థ్యాంక్యూ

మొదటిపేజీ తరువాయి

మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయన్నారు. డాక్టర్ వైఎస్సార్ను స్మరించుకున్నందుకు రాహుల్ గాంధీకి షర్మిల కృతజ్ఞతలు తెలిపారు.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఆయనను ప్రేమించే, అభిమానించే ప్రతి హృదయానికి రాజశేఖర్ రెడ్డి బిడ్డ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటుందని షర్మిల తెలిపారు. ఆయన ఎంత గొప్ప నాయకుడో.. తెలుగు ప్రజల సంక్షేమం కోసం ఎంతగా కృషి చేశారో అందరికీ తెలుసని.. ముఖ్యమంత్రిగా మొట్టమొదటి సంతకం రైతుల కోసమే పెట్టారని గుర్తు చేశారు. రుణమాఫీ, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ ఆయనకే సాధ్యమయ్యాయని తెలిపారు. కేవలం 5 సంవత్సరాల్లో.. 46 లక్షల పేదలకు ఇందిరమ్మ ఇళ్లని కట్టించారని పేర్కొన్నారు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు అందించారని వివరించారు. పోడు భూములకు, అసైన్డ్ భూములకు పట్టాలు ఇప్పించారని తెలిపారు. ప్రతి వర్గంలోనూ, ప్రతి ఒక్కరి హృదయంలో చోటు సంపాదించుకున్న మహానీయుడని కొనియాడారు. ఇదిలా ఉండగా.. ఖమ్మం జిల్లాలోని పాలేరు పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహాన్ని షర్మిల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్సాఆర్ పాలన ప్రతి ఒక్కరికీ అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రస్థానం పాదయాత్ర మళ్లీ కొనసాగిస్తానని.. అతి త్వరలోనే పాదయాత్ర పునఃప్రారంభం అవుతుందని చెప్పారు. 4 వేల కిలోమీటర్ల ప్రస్థానం పాలేరు గడ్డ మీదనే పూర్తి చేస్తానని పేర్కొన్నారు. పాలేరు గడ్డ వైఎస్సార్ బిడ్డకు అడ్డా అని స్పష్టం చేశారు.

# 20 వేల కోట్లలో కోమోటివ్ ఫ్యాక్టరీ గుజరాత్

## రూ.520 కోట్ల రిపేర్ షాపు తెలంగాణకా?

మొదటిపేజీ తరువాయి

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ తెలంగాణ ప్రజల 45 ఏళ్ల కల, డిమాండ్ అని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. ప్రధాని గుజరాత్కు రూ.20 వేల కోట్ల లోకోమోటివ్ ఫ్యాక్టరీని తన్నుకుపోయి.. ఇప్పుడు కాజీపేటలో రూ.520 కోట్ల రైల్వే వ్యాగన్ రిపేర్ షాపు పెట్టడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని ధ్వజమెత్తారు. దేశ చరిత్రలోనే అత్యధిక నిరుద్యోగం సృష్టించిన విఫల ప్రధాని మోదీనేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంద్ర పరిధిలోని 16 లక్షల ఖాళీలు భర్తీ చేయలేని ప్రధాని మోదీ.. రాష్ట్రంలో 2.20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు నింపిన తమపై నిందలా వేస్తున్నారా అని ప్రశ్నించారు. యూనివర్సిటీల్లో 3వేల ఖాళీలను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయలేదని చెప్పిన మోదీ.. మరి ప్రభుత్వం పంపిన బిల్లును ఆమోదించకుండా అడ్డుకుంటున్న గవర్నర్కు ఒక మాట చెబితే బాగుండేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని అడ్డుకొని.. అడవి బిడ్డల గురించి మాట్లాడటం ప్రధాని కపట ప్రేమకు నిదర్శనమని కేటీఆర్ ఆరోపించారు. హనుమకొండ సభలో 15 వేల మంది స్థానికులకు ఉద్యోగాలిచ్చే బయ్యారం ఫ్యాక్టరీ గురించి ఒక్క మాట కూడా ప్రధాని మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. నల్ల చట్టాలతో 700 మంది రైతులను పొట్టనబెట్టుకున్న ప్రధాని.. వ్యవసాయంపై మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందన్నారు. సమగ్ర వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమంలో దేశానికి ఆదర్శం, దిక్సూచి తెలంగాణ అని మరోసారి మంత్రి కేటీఆర్ పునర్ఘాటించారు. తెలంగాణే తమ కుటుంబం.. రాష్ట్ర ప్రజలే తమ కుటుంబ సభ్యులన్నారు. రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న తెలంగాణ కుటుంబ పార్టీ తమదేనని వ్యాఖ్యానించారు. కేంద్ర ఏజెన్సీలను బూచీగా చూపి ప్రధాని హెచ్చరికలకు, ఉడత ఊపులకు తాము భయపడబోమని హెచ్చరించారు. తెలంగాణకు వచ్చి ఇక్కడి ప్రభుత్వంపైన అసత్యాలు చెప్పి ఉత్త చేతులతో వెళ్లడం మోదీకి అలవాటేనని మంత్రి కేటీఆర్ విమర్శలు చేశారు.

# కేసీఆర్ సర్కార్ అవినీతిలో కూరుకుపోయింది

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం కేవలం నాలుగు పనులు మాత్రమే చేస్తోందని ప్రధాని మోడీ అన్నారు. అందులో మొదటిది ఉదయం నుంచి సాయంత్రం వరకు తనను, కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడం, ఆ తిట్లతోనే డిక్షనరీని నింపేశారని ఆయన అన్నారు. రెండోది తెలంగాణలో కుటుంబ పెత్తనం సాగిండచం, మూడోది తెలంగాణ ఆర్థిక వికాసాన్ని భూస్థాపితం చేయడం, నాలుగోది ఒక్క కుటుంబమే యావత్ తెలంగాణను అవినీతిలో ముంచడమని మోడీ ఘాటు వ్యాఖ్యానించారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వరంగల్ కు వచ్చిన ఆయన సభలో ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తెలుగుతో తన స్పీచ్ మొదలుపెట్టారు. భద్రకాళి అమ్మవారి మహత్యానికి సమ్మక్క, సారలమ్మ పౌరుషానికి, రాణి రుద్రమ పరాక్రమానికి ప్రఖ్యాతిగాంచిన వరంగల్ కు రావడం సతోషంగా ఉందన్నారు. ఒకప్పుడు బీజేపీకి కేవలం రెండు సీట్లు మాత్రమే వచ్చాయని, అందులో ఒకరు హన్మకొండకు చెందిన జంగారెడ్డి ఉన్నారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని, నిరంతరం విస్తరించుకుంటూ పార్టీ ఇంతలా ఎదిగిందన్నారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ను బీజేపీ సాఫ్ చేయబోతోందని ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ 9 ఏండ్ల పాలనలో తెలంగాణకు ఎన్నో చేసిందని, ప్రస్తుతం తెలంగాణలో రూ.36 వేల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. 2014తో పోల్చుకుంటే ఇది 17 రెట్లు అధికంగా ఉందని మోడీ చెప్పారు. ఇప్పుడు బీఆర్ఎస్ సర్కార్ తెలంగాణకు ఏం చేసిందని మోడీ ప్రశ్నించారు. ఇప్పుడు తెలంగాణలో ఏ ప్రాజెక్టు చూసినా అవినీతి కంపే కొడుతోందని మోడీ విరుచుకుపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం అత్యంత అవినీతి ప్రభుత్వమని మండిపడ్డారు. ఈ అవినీతి తెలంగాణ నుంచి మొదలుకొని ఢిల్లీ వరకు పాకిందని ఘాటుగా స్పందించారు. గతంలో దేశంలో రెండు పార్టీల మధ్య ఒప్పందాలు ఉండేవని, అభివృద్ధి అంశాలతో పాటు జలాలా వాటాల్లో ఇబ్బందులు, వాటి పరిష్కారంపై జరిగే చర్చలు వినేవాళ్లమని, కానీ నేడు రెండు రాష్ట్రాల మధ్య అవినీతి బంధం ఏర్పడిందని మోడీ ఆరోపణలు చేశారు. తెలంగాణలో అధికారంలో ఉన్న ఒక్క కుటుంబం కోట్లాది రూపాయల అవినీతి కుంభకోణంలో ఇరుక్కుందని మోడీ ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ సర్కార్ తో తెలంగాణ ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రధాని మోడీ సూచించారు. తానెప్పుడు తెలంగాణకు వచ్చినా.. ప్రజలందరికీ ఒక మెసేజ్ ఇస్తానని ఆయన చెప్పుకొచ్చారు. కుటుంబ పార్టీలు ఎక్కడెక్కడ ఉంటాయో అక్కడ అవినీతి భారీగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ కుటుంబ పార్టీ అని, దాని అవినీతిని దేశమంతా చూసిందని మోడీ విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబ పాలనను సైతం ఇప్పుడు ప్రజలు చూస్తున్నారని మండిపడ్డారు. కుటుంబ పాలన సాగించే పార్టీలకు దోచుకోవడమే పని అని, అది కాంగ్రెస్ అయినా.. బీఆర్ఎస్ అయినా సరే.. వాటి లక్ష్యం ఒక్కటేనన్నారు. ఈ రెండు పార్టీలు తెలంగాణకు విఘాతంగా మారాయని ఘాటుగా స్పందించారు. తొమ్మిదేండ్లలో తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేస్తూ వచ్చిందని మండిపడ్డారు. ఒకదాని తర్వాత ఒకటిగా కుంభకోణాలు చేస్తూ యువతకు నమ్మకద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీన్ని ప్రజలు మరువలేరని, ఎంత అటెన్షన్ ను డైవర్ట్ చేసినా మర్చిపోరన్నారు.

యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని ఎన్నో హామీలు ఇచ్చి వాటిని బీఆర్ఎస్ సర్కార్ విస్మరించిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో అవినీతి రాజ్యమేలుతోందని, దీంతో ఎక్కువగా నష్టపోతున్నది యువకులేనని మోడీ తెలిపారు. టీఎస్ పీఎస్సీ స్కామ్ కారణంగా లక్షలాది మంది యువత నష్టపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం అవేమీ పట్టించుకోకుండా తమ అనుచరులకు, సన్నిహితులకు ఇచ్చుకున్నారన్నారు. విశ్వవిద్యాలయాల్లో 3 వేల బోధనా సిబ్బంది, కాలేజీల్లో 15 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, రైతులకు రూ.లక్ష రుణ మాఫీ చేస్తామని హామీలిచ్చి కేసీఆర్ మోసం చేశారని మోడీ మండిపడ్డారు. సర్పంచ్ లు తెలంగాణ ప్రభుత్వంపై ఎంత అసంతృప్తి, ఆగ్రహం, వ్యతిరేకంగా ఉన్నారో తనకు తెలుసన్నారు. రూ.12 వేల కోట్ల కంటే ఎక్కువ నిధులు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం స్థిరమైన నిర్ణయంతో ఉందని, ఆయన స్పష్టంచేశారు. కేంద్రం నుంచి నిధులు వస్తున్నా గ్రామీణ పంచాయతీలకు అందించకుండా ఇబ్బందుల్లోకి కేసీఆర్ నెట్టారని ఆయన ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని నొక్కిచెప్పారు. ఎన్నికలకు ముందు శుష్క వాగ్దానాలతో బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలను మోసం చేయాలనుకుంటోందని ప్రధాని మోడీ విమర్శలు చేశారు. కానీ బీజేపీ ఇలాంటి అబద్ధపు వాగ్దానాలు ఇవ్వబోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఆశలు బీజేపీ అధికారంలోకి వస్తేనే సాకారమవుతుందని మోడీ తెలిపారు.

## నిలిచిన అమర్‌నాథ్ యాత్ర

- చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు

**న్యూ ఢిల్లీ విశాలభారతి:**భారీ వర్షాల కారణంగా వరుసగా రెండో రోజు అమర్‌నాథ్ యాత్ర నిలిచిపోయింది. జమ్ముశ్రీనగర్ హైవేపై కొండచరియలు విరిగి పడటంతో.. పహల్గాం, బల్తాల్ రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేశారు. దీంతో ఈ యాత్రకు వెళ్లిన వేలాది మంది భక్తులు బల్తాల్, నున్వాన్ బేస్, భగవతి నగర్ బేస్ క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా పంచతర్ణి ప్రాంతంలో దాదాపు 1500 మంది యాత్రికులు చిక్కుకుపోయారు. వీరిలో 200 మంది వరకు తెలుగు యాత్రికులు ఉన్నట్లు సమాచారం. ఈ తెల్లవారుజామున కురిసిన వర్షాలకు రాంబన్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో జమ్మూశ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. ఈ నేపథ్యంలోనే అమర్‌నాథ్ యాత్రను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. యాత్రికులు జమ్ము నుంచి బయల్దేరకుండా నిలిపివేసినట్లు చెప్పారు. ఇప్పటికే యాత్ర మధ్యలో ఉన్నవారిని బేస్ క్యాంప్‌ల్లోనే ఉంచినట్లు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా శుక్రవారం కూడా యాత్రను నిలిపివేశారు. దీంతో యాత్రికులను సమీపంలోని బేస్‌క్యాంప్‌లకు తరలించారు. ఈ ఉదయం వారిని యాత్ర కొనసాగించొద్దని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం యాత్రికులంతా షెల్టర్ స్టేషన్లలో సురక్షితంగానే ఉన్నారని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు అనుకూలించిన తర్వాత యాత్రను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.



# ఉద్యోగులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**హైదరాబాద్ విశాల భారతి:**

రాష్ట్రంలో ప్రభుత్వం సి ఆర్ టిల గౌరవ వేతనం పెంచడంతోపాటు 10 నెలల మాత్రమే వచ్చే జీతాలను 12 నెలలకు పెంచి వేతనాలు అందిస్తున్న సీఎం కేసీఆర్, అందుకు కృషి చేసిన మంత్రి సత్యవతి రాథోడ్ కి సి ఆర్ టి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు హైదరాబాద్ బంజారా భవన్ లో తెలంగాణ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సంఘం కృతజ్ఞతసభ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మంత్రి సత్యవతి రాథోడ్ హాజరై మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు అండగా నిలిచారని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని మారుమూల ప్రాంతాలైన కొండలు, గుట్టలు వాగులు దాటి కుటుంబానికి దూరంగా ఉంటూ చాలీ చాలనీ వేతనాలతో గత ప్రభుత్వాల వైఫల్యంతో ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. సీఎం కేసీఆర్ మూడుసార్లు సి ఆర్ టి ల జీతాలు పెంచి గౌరవ వేతనాలు అందిస్తున్నారని చెప్పారు. జడ్పీ చైర్మన్ లు, కోవలక్ష్మి, రాథోడ్ జనార్ధన్, శాసన సభ్యురాలు భానోత్ హరీ ప్రియ, మాజీ ఎంపీ గోడం నగేష్, బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్, సి ఆర్ టి యూనియన్ అధ్యక్షులు మాలోతు సోమేశ్వర్, ట్రైబల్ జేఏసీ చైర్మన్ లింగాల రవీందర్, బాలాజీ, లక్ష్మణ్ ,శ్రీనివాస్ హరిలాల్ పాల్గొన్నారు.




# ఉపాధి హామీ చట్టం కూలీలకు వరం లాంటిది

- కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తుంది

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి -నారి ఐలయ్య

**సూర్యాపేటవిశాలభారతి:** ఈనెల 18 నుండి 19 వరకు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ చట్టం రద్దుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టం కూలీలకు వరం లాంటిదని ,వలసల నివారణ కోసం తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టం మౌలిక స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం రావడం మూలంగానే వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు పెరిగాయని గుర్తు చేశారు. అలాంటి చట్టాన్ని రద్దు చేస్తే పేదలు ఆకలి చావులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమగ్ర కేంద్ర శాసన చట్టం తీసుకురావాలని కోరారు.వ్యవసాయంలో యాంత్రీకరణ రావడం మూలంగా వ్యవసాయ కార్మికులకు పని దొరకడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న దివాలకోరు విధానాల వల్ల రోజు రోజుకు పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు జూలై 17న ఉపాధి హామీ చట్ట రక్షణ ఉపాధి కూలీల పాత్ర అనే అంశంపై మిర్యాలగూడ పట్టణంలో జాతీయ సెమినార్ జరుగుతుందని ఈ సెమినార్ కు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు రాజ్యసభ సభ్యులు శివదాసన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ. విజయ రాఘవన్, బి. వెంకట్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు, నల్గొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం ,జానయ్య, వెంకటేశ్వర్లు,హుస్సేన్, పఠాన్ మహబూబ్ అలీ, రామకృష్ణారెడ్డి, భిక్షం, పారిజాత, పాల్గొన్నారు.

# కేపిఎల్ టోర్నమెంట్ బహుమతులు ప్రదానం


**- మల్ రెడ్డి రంగారెడ్డి.**

ఇబ్రహీంపట్నంవిశాలభారతి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆధిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ గ్రామంలో కి.శే ఎలుగని శరవయ్య గౌడ్ (జ్ఞాపకార్థం) కుమారులు సుమన్ గౌడ్, భానుచందర్ గౌడ్, కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొంగరకలాన్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యమంత్రి టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై, ఫైనల్ మ్యాచ్ ను వీక్షించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు భూపతిగళ్ల మహిపాల్, చిలుక మధుసూదన్ రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ కొత్త హార్ధిక ప్రవీణ్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, ఆదిభట్ల మునిస్పల్ అధ్యక్షులు గౌని బాలరాజు గౌడ్ మరియూ తుర్కయాంజల్ మున్సిపల్ కొత్తకుర్మ మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి, పాండురంగారెడ్డి , ప్రశాంత్ కుమార్, మంకాల దాసు, మాజీ సర్పంచ్ లు కొత్త యాదగిరి గౌడ్, శేఖర్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేపిఎల్ టోర్నమెంట్ బహుమతులు ప్రదానం

- మల్ రెడ్డి రంగారెడ్డి.

**ఇబ్రహీంపట్నంవిశాలభారతి :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆధిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ గ్రామంలో కి.శే ఎలుగని శరవయ్య గౌడ్ (జ్ఞాపకార్థం) కుమారులు సుమన్ గౌడ్, భానుచందర్ గౌడ్, కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొంగరకలాన్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యమంత్రి టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై, ఫైనల్ మ్యాచ్ ను వీక్షించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు భూపతిగళ్ల మహిపాల్, చిలుక మధుసూదన్ రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ కొత్త హార్ధిక ప్రవీణ్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, ఆదిభట్ల మునిస్పల్ అధ్యక్షులు గౌని బాలరాజు గౌడ్ మరియూ తుర్కయాంజల్ మున్సిపల్ కొత్తకుర్మ మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి, పాండురంగారెడ్డి , ప్రశాంత్ కుమార్, మంకాల దాసు, మాజీ సర్పంచ్ లు కొత్త యాదగిరి గౌడ్, శేఖర్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి.

మహబూబాబాద్విశాల భారతి:క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే గ్రామపంచాయతీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కురవి మండల కేంద్రంలో ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి సందర్శించి గ్రామపంచాయతీ ఉద్యోగులకు జీతాలు పెంచాలని అన్నారు.





## ఎన్నికల ప్రచార కమిటీ ఇంచార్జిగా మర్రి సంపతీశ్వర్ రెడ్డి.

- పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తాం
- మర్రి సంపతీశ్వర్ రెడ్డి, మాదుగుల అంజి రెడ్డి.

**ఇబ్రహీంపట్నం విశాలభారతి:** ఇబ్రహీంపట్నం మున్సిపల్ 14వ వార్డు ఎన్నికల ప్రచార కమిటీ ఇంచార్జ్ గా మర్రి సంపతీశ్వర్ రెడ్డి గా స్థానిక ఇబ్రహీంపట్నం మున్సిపల్ BRS పార్టి అధ్యక్షులు అల్వాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు,ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు నూతన కమిటీలు ఏర్పాటు చేశారు. వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకోని పార్టీలోని పలు కీలక అంశాల మీద చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ సింగిల్ విండో వైస్ చైర్మన్ క్యామ శంకర్,మున్సిపాలిటీ వార్డు అధ్యక్షులు మాద్గుల అంజి రెడ్డి ,సీనియర్ నాయకులు కాయితి మోహన్ రెడ్డి ,గొట్టం శ్రీశైలం, కాయితి దర్శన్ రెడ్డి, గంట హరినాథ్ రెడ్డి , దూస వెంకటేష్ , దూస నరేందర్ లు పాల్గొన్నారు,

## శివసేన వర్గాలకు స్పీకర్ నోటీసులు

**ముంబై,విశాలభారతి:** మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ విచ్ఛిన్న శివసేన పార్టీకి చెందిన రెండు వర్గాల ఎమ్మెల్యేలకు నోటీసులు జారీచేశారు. 'మీపై ఎందుకు అనర్హత వేటు వేయకూడదు' అని ఎమ్మెల్యేలకు పంపిన నోటీసులలో స్పీకర్ ప్రశ్నించారు. తాను జారీచేసిన నోటీసులకు వివరణ ఇవ్వాలని రెండు వర్గాల ఎమ్మెల్యేలను ఆదేశించారు. గతంలో శివసేనను చీల్చి బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గంలో 40 మంది ఎమ్మెల్యేలు, ఉద్ధవ్ థాకరే వర్గంలో 14 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఆ మొత్తం 54 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారు. అయితే, షిండే వర్గంలోని 40 మందిలో 16 మంది అనర్హత విచారణ ప్రారంభించినున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం స్పీకర్‌కు సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో స్పీకర్ నర్వేకర్ వెంటనే శివసేన రెండు వర్గాల ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం అసలైన శివసేన తమదంటే తమదేనని రెండు వర్గాల ఎమ్మెల్యేలు పట్టుబడుతున్నారు. ఉద్ధవ్ థాకరే వర్గం పిటిషన్‌తో ఈ విషయం సుప్రీంకోర్టుకు కూడా వెళ్లడంతో సీఎం షిండే సహా ఆయన వర్గంలో 16 మంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారించాలని ఈసీని ఆదేశించింది.

# ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యం

**- ఎంపీ రంజిత్ రెడ్డి**



**విశాలభారతి గండిపేట్ :** ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. శనివారం మణికొండ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య తరపున చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డిని కలిసి ఈ సందర్భంగా సమాఖ్య తరపున మణికొండ పురపాలక సంఘ పరిధిలో ఉన్న సమస్యల గురించి వివరించడం జరిగింది. ఇందులో ప్రధానంగా ఇంటి పన్ను మదింపు విధానం, మురుగునీటి వ్యవస్థను అభివృద్ధి మరియు రోడ్లు వెడల్పు చేయడం గురించి వారికి వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇంటి పనులు మదింపు విధానంలో ప్రస్తుతం జిహెచ్ఎంసి లో రెంటల్ వాల్యూ పైన మరియు మున్సిపాలిటీలలో క్యాపిటల్ వేల్యూ పైన పన్ను మదింపు విధానం అవలంబిస్తున్న కారణంగా మున్సిపాలిటీలలో ఇంటి పన్ను విపరీతంగా పెరిగిందని తెలియజేయడం జరిగింది. మురుగు నీటి వ్యవస్థ అభివృద్ధిలో భాగంగా పందెం వాగు నాలాపై బాక్స్ బ్రెయిన్ నిర్మాణం నెక్నాంపూర్ చెరువు వరకు పొడిగించడం తదుపరి రోడ్లు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు కొన్ని వేల మంది ప్రయాణికులు పయనించే ఫ్రెండ్స్ కాలనీ నుంచి బిఆర్ సి వరకు మరియు పంచవటి కాలనీ నుండి లాంకో హిల్స్ వరకు వరకు రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమాన్ని సత్వరంగా చేపట్టాలని కోరారు.మణికొండ ప్రధాన కూడలిలలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించడం కొరకు రోడ్ల పైన ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని కోరడమైనది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న కొద్ది మాసాల కాలంలో ప్రతి దగ్గర ఎస్టీపీలు నిర్మాణం చేపట్టడం జరుగుతున్న కారణంగా మురుగు నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందని అట్లాగే రోడ్లు వెడల్పు కార్యక్రమం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,త్వరలో పరిష్కారం అవుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి బాబురావు మరియు పలు కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ నూతన భవనాన్ని పరిశీలించిన మంత్రి జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట-విశాలభారతి:**



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 24వ తేదీన సూర్యాపేట జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా పోలీసు నూతన కార్యాలయం భవనం ప్రారంభించనున్న సందర్భంగా ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావు, జిల్లా యస్.పి రాజేంద్ర ప్రసాద్, పోలీస్ హౌసింగ్ బోర్డు ఉమ్మడి జిల్లా అధికారులు, గుత్తేదారు సంస్థ వారితో కలిసి పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేసి భవనాన్ని అధికారులకు అప్పగించాలని మంత్రి జగదీశ్వర్ రెడ్డి గుత్తేదారుకి సూచించారు. పరిసరాలు సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డిఎస్పీ లు, సీఐ లు పోలీస్ హౌసింగ్ బోర్డు సిఈ తులసిధర, ఇ ఈ అబ్దుల్ ఖుద్దుఫ్ హుస్సేన్, డిఇ సుందర్, ఏఈ బాలరాజు, మున్సిపల్ కమీషనర్ రమాంజులు రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వచ్చే ఎన్నికల్లో సిర్పూర్ నుంచే పోటీ చేస్తా

**-బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్..**



**కాగజ్ నగర్‌విశాల భారతి:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నుంచే పోటీ చేస్తానని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు.కాగజ్ నగర్ లో శనివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే సిర్పూర్ ప్రాంతాన్ని దోచుకోవడానికే ఆంధ్ర ప్రాంతం నుంచి వలస వచ్చారని ఆరోపించారు. భౌగోళికంగా ప్రత్యేక తెలంగాణ ఆంధ్ర నుంచి విడిపోయిన కూడా సిర్పూర్ లో మాత్రం ఆంధ్ర పెత్తందారుల దుష్టపాలన కొనసాగుతుందన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానికులకు రావాల్సిన కాంట్రాక్టులన్నీ ఆంధ్ర ప్రాంతం వాళ్లకే దక్కుతున్నాయన్నని విమర్శించారు.కాగజ్ నగర్ పేపర్ మిల్లులో యాజమాన్యం స్థానిక ఉద్యోగులకు తక్కువ వేతనాలు చెల్లిస్తూ, స్థానికేతరులకు మాత్రం అధిక వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే తమ్ముడు కోనేరు కృష్ణ ఫారెస్ట్ అధికారులపై దాడి చేయడంతోపాటు ఆదివాసీల ఫారెస్ట్ భూములను ఆక్రమించి వెంచర్లు చేసి, కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే అధికార బలంతో పేదల భూములు బలవంతంగా గుంజుకొని, ఎదిరిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు.





## జిల్లా ఆసుపత్రిని వీడని రెమిడెసివిర్ వ్యాక్సిన్ల మిస్సింగ్ మిస్టరీ

- ఆస్పత్రి అధికారులకు లోకయుక్త నోటీసులు.

**నిజామాబాద్ బ్యూరోవిశాల భారతి:** నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రెమిడెసివిర్ ఇంజక్షన్ల మిస్సింగ్ పై విచారణకు హాజరు కావాలని జిల్లా జనరల్ ఆసుపత్రి అధికారులకు లోకాయుక్త నోటీసులు జారీ చేసింది. 2019 2021 వరకు కరోనా ఒకటి, రెండు దశల్లో జిల్లా ఆసుపత్రిలోని కోవిడ్ సెంటర్ కు ప్రభుత్వం సరఫరా చేసిన రెమిడెసివిర్ ఇంజక్షన్లు దుర్వినియోగం చేశారని, వాక్సిన్లు పక్కదారి పట్టాయని ఆరోపణలపై కౌన్సిల్ ఫర్ సివిల్ రైట్స్ అనే సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలను కోరింది. జిల్లా కలెక్టర్ మొదలుకుని రాష్ట్ర సమాచార కమిషనర్ వరకు వివరాల కోసం ప్రయత్నించింది. సమాచార హక్కు చట్టం కింద రికార్డుల పరిశీలన, సమాచార హక్కు కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ విభాగం ఆదేశాలతో జీజీహెచ్ లో రికార్డులు పరిశీలించేందుకు సీసీఆర్ సంస్థ ప్రతినిధులు యత్నించారు. కానీ, వారు రికార్డులు పరిశీలించకుండానే వారిపై జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో వారు హైకోర్టులో స్క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అది విచారణలో ఉండగానే రెమిడెసివిర్ ఇంజక్షన్ల మిస్సింగ్ పై లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. లోకాయుక్త వారి ఫిర్యాదును స్వీకరించి ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని ఆసుపత్రి అధికారులకు నోటీసులు జారీ చేశారు.

## కంటతడి పెట్టించిన విద్యార్థి ఆత్మహత్య..

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి:**




హాలో డాడీ సారీ.. ఎగ్జామ్ లో ఫెయిల్ అయినందుకు సారీ. నా చదువు కోసం చాలా డబ్బు ఖర్చు చేసినా ఏ ఒక్క ఎగ్జామ్ లో కూడా పాస్ కాలేదు. సారీ డాడీ మీరు బాగుండాలా.. మమ్మి జాగ్రత్త. అంటూ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయిన తర్వాత బచ్చు సుమంత్ అనే విద్యార్థి ఆత్మహత్యకు ముందు తీసిన సెల్ఫీ వీడియో అందరినీ కంటతడి పెట్టిస్తుంది. శుక్రవారం ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడిన వెంటనే నిజామాబాద్ నగరంలోని చంద్రనగర్ కు చెందిన బచ్చు సుమంత్ తన ఇంట్లోనే కుటుంబ సభ్యులు ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నగరంలోని ప్రముఖ కార్పొరేట్ కాలేజీలో జూనియర్ ఇంటర్ చదువుతున్న సుమంత్ మొదటి సంవత్సరం రెగ్యులర్ పరీక్షల్లో ఫెయిల్ అయి సప్లిమెంటరీ పరీక్షలు రాశాడు. శుక్రవారం అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాల్లోనూ ఒక్క సబ్జెక్టు కూడా పాస్ కాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన తల్లి స్రవంతి, తమ్ముడితో పాటు ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రికి వెళ్లిన సమయంలో సుమంత్ ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ముందు తన సెల్ ఫోన్ లో 30 సెకన్ల వీడియోను తీసి తండ్రికి పోస్టు చేశాడు. ఈ వీడియో బయటకు రావడంతో కుటుంబ సభ్యులంతా గుండెలు అవిసేలా రోదించడం అందరితో కన్నీళ్లు పెట్టించింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు 4వ టౌన్ ఎస్సై సందీప్ తెలిపారు.



## తహసీల్దార్ కార్యాలయం ముందు ఆత్మహత్య

**మహబూబాబాద్- విశాలభారతి:** మండలంలోని చింతల గడ్డ తండాకు చెందిన భూక్య సంజన అలియాస్ రాజేష్ (26) అనే ట్రాన్స్ జెండర్ తాహాసిల్దార్ కార్యాలయం ముందు పెట్రోల్ బాటిల్ తో హల్చల్ చేశాడు. విషయం తెలుసుకున్న ఎస్సై మొగిలి తాహాసిల్దార్ కార్యాలయంకు చేరుకొని ఆ ట్రాన్స్ జెండర్ ని ఇలా ఎందుకు చేస్తున్నావని అడగగా నాకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, 10 లక్షల రూపాయల లోన్ ఇవ్వాలంటూ పెట్రోల్ని తన ఒంటిపై పోసుకోవడం జరిగింది. ఎస్సై చాకచక్యంగా అతని వద్ద ఉన్న అగ్గిపెట్టెను గుంజుకోవడంతో ప్రమాదం తప్పింది. అలాగే సోమవారం రోజున స్థానిక తహసిల్దార్ తో మాట్లాడిస్తానని నచ్చజెప్పడంతో భూక్య సంజన అలియాస్ రాజేష్ వెళ్లిపోయాడు శాంతించి అక్కడినుంచి వెళ్లిపోయాడు.



## ఆయనకు టికెట్ ఇవ్వొద్దు.



- కొత్తవారిని నిలబెట్టినా గెలిపిస్తాం.
- శంకర్ నాయకు ఇస్తే మాత్రం సహకరించం.
- మహబూబాబాద్ బీఆర్ఎస్ నేతల తిరుగుబాటు.
- మామిడి తోటలో ముఖ్య నేతల సమావేశం.

**మహబూబాబాద్ విశాలభారతి:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారు. తాజాగా మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై అసమ్మతి నేతలు తిరుగుబాటు చేశారు. శంకర్ నాయక్ కు మళ్లీ టికెట్ ఇవ్వొద్దని నియోజకవర్గంలోని కీలక నేతలు అధిష్టానానికి స్పష్టం చేశారు. కొత్తగా ఎవరిని నిలబెట్టినా గెలిపించుకుంటామని, లేదని ఆయనకే మళ్లీ టికెట్ ఇస్తే సహకరించేది లేదని తెగేసి చెప్పారు. మహబూబాబాద్ : మండలం ముడుపుగల్ గ్రామ శివారులోని ఓ మామిడితోటలో ఇవాళ సెగ్మెంట్ లోని ఆయా మండలాలకు చెందిన కొంతమంది బీఆర్ఎస్ లీడర్లు సమావేశమయ్యారు. శంకర్ నాయక్ వద్దు.. కొత్తవారైనా ముద్దు..' అనే రాజకీయ నినాదంతో బీఆర్ఎస్ నేతల భేటీ ఇప్పుడు మానుకోట రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

**ప్రభుత్వ విప్ గాంధీ**



**శేరిలింగంపల్లి విశాలభారతి:** నియోజకవర్గ అభివృద్ధి కొరకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రభుత్వ స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాక్, రాఘవేంద్ర కాలనీ సి బ్లాక్, రాజరాజేశ్వరి కాలనీ,గోల్డెన్ తులిప్, ఓయూ కాలనీ,జేవి హిల్స్ కాలనీ,గచ్చిబౌలి ప్రధాన రహదారి కిరువైపుల ఫుట్ ఫాత్ నిర్మాణం,మాదాపూర్ విలేజ్,అమర్ సొసైటీ కాలనీలలో రూ.05 కోట్ల 41 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల,ఫుట్ ఫాత్ నిర్మాణం పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా కొండాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ రోజు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు,ఫుట్ ఫాత్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని,ప్రజలకు ట్రాఫిక్ రహిత,సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయశక్తుల కృషి చేస్తానని, అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ గారు చెప్పడం జరిగినది.పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని గాంధీ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్ గాంధీ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెరుక రమేష్ పటేల్, సీనియర్ నాయకులు రక్తపు జంగం గౌడ్,రూపరెడ్డి, శ్రీనివాస్ చౌదరి,నిర్మల, అమీనాబీ,నరసింహ సాగర్, మల్లెల శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్, శ్రవణ్ యాదవ్, బద్దం శాస్త్రి యాదవ్, సిల్వర్ కుమ్మరి శ్రీనివాస్, ఇంద్రాసేన ముదిరాజ్, సిల్వర్ విష్ణు, రాము ముదిరాజ్, మల్లెల ఐలేష్ యాదవ్, మహేష్ యాదవ్, విక్రమ్, బాలిరెడ్డి, జూపల్లి శ్రీనివాస్, ఎస్వీఎన్ రాజు, మంగళరావు తిరుపతి పటేల్, రజనీకాంత్, డా రమేష్, మంగమ్మ,తిరుపతి యాదవ్,రాజరాజేశ్వరి కాలనీ వైస్ ప్రెసిడెంట్ మధు ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, అజయ్ సింగ్, శీను ముదిరాజ్, విశ్వేశ్వరరావు, సత్యనారాయణ రెడ్డి,అనిల్, సత్య ప్రసాద్, విజయ్, శివ ముదిరాజ్, సంతోష్, నరేష్ ముదిరాజ్, కచ్చావా దీపక్, సయ్యద్ ఉస్మాన్, హిమమ్, అజయ్, సంతోష్, వివి రావు, హనుమంతు రావు, భగవాన్ దాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఓసి అందజేసిన మంత్రి వేముల

**బాల్కొండ -విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన ఎస్.తనుశ్రీ కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నది .ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కొరకు రూ. 2లక్షల ఎల్వోసి మంజూరు చేయించి ఆ కాపీని కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు.నిరు పేదలమైన మాకు కిడ్నీ చికిత్స కొరకు 2 లక్షల ఎల్ఓసి మంజూరు చేశారని, మంత్రి ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు.



# దశాబ్దాల క్రితం కాలువ అన్యాక్రాంతం

- ఘుమారు 500 మీటర్ల కు పైగా పూడ్చివేత
- పూడ్చివేతపై భిన్నస్వరాలు
- తిరుపతమ్మ ఆలయ ప్రాంగణం వెనుక

**మఠంపల్లి విశాలభారతి:** అది సుమారు నాలుగైదు దశాబ్దాల క్రితం త్రవ్విన కాలువ. వృధా నీరు, వరద నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎగువ ఎత్తున ఉన్న రైతుల సౌకర్యార్థం ఓ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో రైతులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న పంట కాలువ.20L కాలువకు అనుబంధ కాలువగా చౌటపల్లి అలుగు నుండి వృధా నీరు, వరద నీరు మళ్లింపు కాలువ. 20L కు అనుబంధ కాలువ అయిన దీనిని ఘుమారు 500 మీటర్ల పైగా పూర్తిగా పూడ్చి వేసిన ఘటన చోటుచేసుకుంది. ప్రస్తుత హోసన్నా మందిరం వెనుక భాగంలో ఉండే పంట కాలువను తిరుపతమ్మ అమ్మవారి ఆలయం ప్రక్కన నుండి మఠంపల్లి గ్రామంలోకి వచ్చే రోడ్డు లో గల రాపులు దగ్గరి నుండి 20L కు కలిసే ప్రాంతం వరకు పూర్తిగా నేలమట్టం చేశారు.అటువైపు ఇటువైపు భూములు కలిపే విధంగా పూడ్చివేసిన ఘటన పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాటి రైతులు తమ పంట పొలాల కోసం ప్రభుత్వ సాగునీటి శాఖ అధికారులతో చర్చించి కాలువ త్రవ్వేందుకు అనుమతి కోరారు. ప్రస్తుతం పూడ్చివేతకు గురైన కాలువ యన్. యస్.పి పర్యవేక్షణలో ఉంది.ఈ కాలువ పూడ్చివేతను విచారించి కాలువ పునఃరుద్దించుటకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ఆర్

- 74వ జయంతి సందర్భంగా74లీటర్ల పాలతో అభిషేకం చేసిన సాజిద్ ఖాన్

**సూర్యాపేటవిశాలభారతి:** పేద ప్రజలు మెచ్చిన నాయకుడు దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని కాంగ్రెస్ జిల్లా నాయకుడు సాజిద్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు అంబేడ్కర్ విగ్రహం దగ్గర వైయస్. రాజశేఖర్ రెడ్డి 74వజన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి 74 లీటర్లతో పాలాబీషేకం నిర్వహించి అనంతరం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు పెద్దపీట వేశారని గుర్తుచేశారు. ప్రజల ఆకాంక్షలను, వైఎస్ రాజశేఖరెడ్డి ఆశయాలను నేరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు రాజాబాబుగౌడ్, ఉప్పల మధు, ఉపేందర్ రెడ్డి,రాజు,యలమంచమ్మ,మంగమ్మ,సుజాత పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీ తో ప్రాణాలు పోసిన ప్రాణదాత

- అనేక ప్రాజెక్టులను నిర్మించి పంటలకు నిరంధించిన రైతుల ఆత్మబంధువు
- ఆర్ఎంపీల సేవలను గుర్తించి శిక్షణ తరగతులు ఇచ్చిన మంచి మనిషి
- గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామరెడ్డి

**భద్రాచలం విశాలభారతి:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో వైయస్సార్ 74 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ముందుగా వైయస్సార్ గారి విగ్రహం ముందు కొబ్బరికాయలు కొట్టి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం వైయస్సార్ అభిమానులు కేకును కట్ చేయడం జరిగింది. అనంతరం ప్రజాప్రతినిధులు అందరూ మాట్లాడుతూ వైయస్సార్ చేసిన మంచి పనులను గుర్తు చేసుకోవడం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరునవ్వులే పేద ఇంట్లో వెలుగు దీపికలయ్యాయని, ప్రజా సంక్షేమం విషయంలో ఆయన నిర్ణయాలు దేశానికే మార్గదర్శకం అయ్యాయని, జలయజ్ఞం ద్వారా రాష్ట్రంలోని ప్రతి అంగుళాన్ని తడపాలన్నా మీ దూర దృష్టి, పేదవారు, చదువులు చదవాలన్న మీ కోరిక ఆరోగ్యం వైద్య సేవలు పేదల హక్కు అని అన్నా మీ నినాదం, ఇవన్నీ కూడా మేము ఎప్పటికీ మరిచిపోలేము అని, మీరు మాకు దూరమైన ప్రేమా జ్ఞాపకాల రూపంలో మీ రూపం సజీవంగానే ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానిక సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండాల, ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, దామెర్ల రేవతి, అన్నెం జయచంద్ర రెడ్డి , ఉప సర్పంచ్ సారెడ్డి శ్రీనివాస రెడ్డి, సీనియర్ కార్యకర్తలు, ప్రగల్ల రమేష్, బారెడ్డి నరేందర్ రెడ్డి, సాయి రెడ్డి పెద్ద శ్రీనివాసరెడ్డి, ఎర్రబోలు సాంబిరెడ్డి, కంట నరేష్, బాసం బుచ్చయ్య, నూతలపాటి బాలస్వామి, బాసిరెడ్డి సుబ్బమ్మ, బారెడ్డి ధనమ్మ అన్నెం ఏడుకొండలు రెడ్డి కొందరు రామిరెడ్డి, ముహూర్తాల పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్, అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి- విశాలభారతి:** మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ స్వాతి హైస్కూల్ లో జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్స్,సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ఎత్తు,బరువు,రక్తపోటు,షుగర్, పల్స్,కంటి,దంత,వినికిడి పరీక్షలతో పాటు ఈ.సీ.జీ. లాంటి పరీక్షలతో శిబిరంలో 102 మందికి వైద్యసేవలు అందించారు. నిర్వహించారు. వైద్యులు డాక్టర్ ఫయాజ్ ( జనరల్ ఫిజిషన్ ) వినయ్ (ఆప్తమాలజిస్ట్) డాక్టర్ సంతోష్ (డెంటల్ ) ధర్మేందర్ లు (ఆడియో మెట్రిక్) వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల అనేక వ్యాధులకు గురవుతున్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం కనుక కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు నిత్యవ్యాయామం, మెడిటేషన్,యోగ,ధ్యానము, నడక,కనీసం 40 నిమిషాలు చేయాలి.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు,సీజనల్ ఫ్రూట్స్,పాలు,పాల ఉత్పత్తులు,చేపలు,గ్రుడ్లు, తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు.సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు ,ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. అనారోగ్యంగా ఉంటే,అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు,సలహాలు పాటించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు.సమయపాలన పాటించి ఆహారాన్ని సమతుల్యంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వి.ఫణి కుమార్, విష్ణు ప్రసాద్,జనార్ధన్,వాని సాంబశివ రావు,కొండా శ్రీనివాసరావు,రోటరీ క్లబ్ అధ్యక్షురాలు శశిరేఖ, పాకాలపాటి శ్రీనివాస్, హాస్పిటల్ ప్రతినిధి అజిత్, త్రిపాఠి,తదితరులు పాల్గొన్నారు.





# ఆర్ఎస్పీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను ధ్వంసం చేసిన దుండగులు

- రాత్రికి రాత్రే గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడిన సంఘటన.
- ఉద్దేశపూర్వకంగా జరిగిందని ఆరోపణ
- నిందితులను శిక్షించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

**భద్రాచలం విశాలభారతి:** స్థానిక రాజుపేట కాలనీలో గత 30 సంవత్సరాల పైచిలుకు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను నడిపిస్తుండగా ఏనాడు లేనివిధంగా గురువారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పైన కిరాతకంగా దాడికి పాల్పడ్డారు బోర్డులు పీకి కుర్చీలు ఇరగకొట్టి లోపలికి జొరబడి పలు సామాన్లను చింద్రవందరగా పడేసారు. గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఈ దాడికి పాల్పడి ఉంటారని ఆరోపణ వివరాల్లోకి వెళితే గడ్డం సుధాకర్ గత 30 సంవత్సరాల నుండి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నడిపిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారని ఈ మధ్యకాలంలో విశాల భారతి రిపోర్టర్ నిజాలను నిర్భయంగా ప్రజలకు అంది వేసి ప్రజల మన్ననను చూర గొంటున్న తరుణంలో కొందరు వ్యక్తులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను ధ్వంసం చేశారు. సంఘవిద్రోహుల తాటాకు చెప్పులకు భయపడేది లేదని నిజాలను నిర్భయంగా రాసేదంటో రాజీ పడేది లేదని అవినీతి అక్రమాలను సమాజానికి చాటి చెప్పే దాంట్లో అనుసంధాన కర్తలుగా సమాజ శ్రేయసే ధ్యేయంగా కలం కదులుద్దని పలువురు మీడియా మిత్రులు ప్రజా సంఘాలు రాజకీయ నాయకులు మద్దతుగా నిలిచారు. ఇట్టి విషయాన్ని భద్రాచలం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని విశాల భారతి భద్రాచలం రిపోర్టర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సంఘటన పై సమగ్ర విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన పోలీస్ అధికారులను కోరారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పై ప్రభుత్వ ఒత్తిడి, బెదిరింపులు మానుకోవాలి

- ఐఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుంట నాగయ్య



**మోతె విశాలభారతి:** గ్రామపంచాయతి కార్మికుల సమ్మె తీవ్రతరం అవుతుందని కేసీఅర్ ప్రభుత్వం కార్మికులను సమ్మె విరమించాలని బెదిరింపులకు పాల్పడం అన్యాయమని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. మోతె మండలం కేంద్రంలో జరుగుతున్న మూడవ రోజు సమ్మెకు మద్దతు తెలిపి గంట నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 60 వేల కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు కట్టాలని, కార్మికులందరికీ పిఎఫ్ ,ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్లకు పదోన్నతి కల్పించాలని, పంచాయతీ కార్మికులు పేదలు దళితులు కనుక వాళ్లకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆయన కోరారు. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న మా కార్మికుల కన్నీటి ఘోష ప్రభుత్వానికి అర్థం కావట్లేదా? అని ప్రశ్నించారు. జీవో 51 రద్దుచేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని జెఏసి పెట్టిన డిమాండ్స్ ని పరిష్కరించాలని, ఎమ్మెల్యేలు కేసీఆర్ తో మాట్లాడి మా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కుణుకుంట్ల సైదులు జే ఏ సి నాయకులు రవిచంద్ర,జలగం తిరపయ్య, స్కై లాబ్,ఉపేందర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జాహ్నవి టౌన్షిప్ లో చెత్త బుట్టల పంపిణీ

- సూర్యాపేట మున్సిపాలిటీ కి జాతీయస్థాయిలో అవార్డు రావడం కోసం ప్రజలు కృషి చేయాలి
- చైర్పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్




**సూర్యాపేటవిశాలభారతి:** సూర్యాపేట పట్టణంలోని 10వ వార్డులో శనివారం సుధాకర్ పివిసి చైర్మన్ మీల మహదేవ్ అందించిన చెత్త బుట్టలను మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ జాహ్నవి టౌన్షిప్ లో నివసిస్తున్న కుటుంబాలకు పంపిణీ చేసి మాట్లాడారు.తడి చెత్త, పొడి చెత్త ,హానికరమైన చెత్త వేరువేరుగా అందించే విధంగా మూడు బుట్టలను పంపిణీ చేశామని జాహ్నవి టౌన్షిప్ లో నివసిస్తున్న ప్రజలు తడి,పొడి, హానికరమైన చెత్తలను వేరువేరుగా చేసి మునిసిపాలిటీ వాహనాలకు అందించాలని అన్నారు. దీని వలన సూర్యాపేట పట్టణం స్వచ్ఛ సూర్యాపేటగా మారుతుందన్నారు. అదేవిధంగా సూర్యాపేట మున్సిపాలిటీకి ఇప్పటివరకు రాష్ట్రస్థాయిలో మూడు అవార్డులు రావడం జరిగిందని ఈసారి జాతీయస్థాయిలో అవార్డు వచ్చే విధంగా సూర్యాపేట పట్టణ ప్రజలు అందరూ సహకరించవలసిందిగా కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూర్యాపేట పట్టణంలో 60 ఏళ్లలో జరగని అభివృద్ధిని 9 ఏళ్లలో చేసారని కావున మంత్రివర్యులకు అభివృద్ధిలో సహక సహకారాలు అందించవలసిందిగా కోరారు. మున్సిపాలిటీ కమిషనర్ రామాంజులరెడ్డి, జాహ్నవి టౌన్షిప్ అధ్యక్షులు, కార్యదర్శులు ,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభం.

**పాలకుర్తి విశాలభారతి:** పాలకుర్తి మండలంలోని విస్నూర్ సెంటర్ లో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ పాల్గొని మాట్లాడుతూ "మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో మహిళకు కుట్టు మిషన్లు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎంపీపీ నల్ల నాగిరెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు విస్నూర్ ఎంపీటీసీ మాటూర్ యాకయ్య మండల పార్టీ అధ్యక్షులు నవీన్, విస్నూర్ ఇంచార్జ్ సంతోష్, బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య ,విస్నూర్ సర్పంచ్ నకిర్త యాకయ్య,అధికారులు పాల్గొన్నారు.



నియోజకవర్గ ప్రజలకు

# ఆర్ కే ఎస్ ఫౌండేషన్ చేయూత..

**నల్గొండ విశాల భారతి :** నల్లగొండ నియోజకవర్గం లో వివిధ కారణాల రీత్యా మరణించిన మూడు కుటుంబాలకు శనివారం ముప్పై వేల రూపాయల ఆర్ కేఎస్ ఫౌండేషన్ ఛైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్ ఆర్థిక సహాయం అందించారు. నల్లగొండ మున్సిపాలిటీ 04వ వార్డు కి చెందిన అన్నపూరి పెద్ద ముత్తయ్య అనారోగ్యంతో మరణించారు వారి నివాసానికి సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి అనంతరం వారి భార్య పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది తిప్పర్తి మండల కేంద్రం పరిధికి చెందిన దికొంది లలిత గారు అనారోగ్యంతో మరణించారు వారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి భర్త కు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.. నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన బొక్కతోళ్ళ మల్లమ్మ గారు అనారోగ్యంతో మరణించారు...వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది

**: ఎమ్మెల్యే షకీల్**

**బోధన్ విశాలభారతి::** మూడోసారి కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే షకీల్ అన్నారు. బీఆర్ఎస్ అంటే తిరుగులేని రాజకీయ శక్తి అని, కాంగ్రెస్, బిజెపిలు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయని అన్నారు. సీఎం కేసీఆర్ సుపరిపాలనకు అన్ని వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్లో చేరుతున్నారన్నారని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టి తెలంగాణను అన్ని రంగాల్లో ప్రగతి పథాన నడిపిస్తున్న కేసీఆర్ మహోన్నత నాయకుడు అని కొనియాడారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# గెస్ట్ లెక్చరర్స్ లను రెన్యువల్ చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం విశాలభారతి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 10 సంవత్సారాలు పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్స్ సమస్యలు పరిష్కరించాలని గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్యా ప్రసాద్ అన్నారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రతీ సంవత్సరము ఆత్మ రక్షణలో ఉంటూ రెన్యువల్ కోసం రాష్ట్ర ,జిల్లా నాయకుల చుట్టూ, ఎమ్మెల్యే ఎంపీ మినిస్టర్, ముఖ్యమంత్రి వారి ఇండ్లకు , క్యాంపు కార్యాలయంల చుట్టూ కాళ్ళ చెప్పులు అరిగేలా తిప్పించు కోవడం న్యాయం కాదని అన్నారు. వివిధ సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి అతిథి అధ్యాపకులుగా కొనసాగుతున్న వారి సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు ముందుండాలని ఆయన కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు,ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో, మంచి ఉత్తీర్ణత సాధించే క్రమంలో గెస్ట్ లెక్చరర్స్ చేస్తున్న బాధ్యతాయుతమైన పనిని గౌరవించాలని వారు అన్నారు.తదను గుణంగా సమయానికి జీతాలు, రెన్యువల్ చేయాలనీ డిమాండ్ చేశారు. గెస్ట్ లెక్చరర్స్ పట్ల ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపుతుందని ఇది ఎంత మాత్రం దర్మం కాదని అన్నారు. కళాశాలలు ప్రారంభ దశలోనే రెన్యువల్ చేయడం వలన విద్యార్థుల చదువు మరియు అడ్మిషన్ల ప్రక్రియ సజావుగా సాగడానికి వీలుందని ఇకనైనా గెస్ట్ లెక్చరర్స్ పడుతూ ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, మానవతా దృక్పథంతో రెన్యువల్ చేసి, గత ఆరు నెలల పెండింగ్ జీతాలను ఇప్పించాలన్నారు. గెస్ట్ లెక్చరర్స్ కుటుంబాలు మూడు పూటల అన్నం తినే విధంగా, సంఘంలో గౌరవంగా జీవించేలా ఆలోచనా చేయాలనీ కోరారు. గెస్ట్ లెక్చరర్స్ పడుతూ ఉన్న సమస్యలను, సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయు కార్యక్రమం నకు, జిల్లాలో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్స్ కలెక్టర్ కార్యాలయం నకు తరలిరావాలని తార ప్రసాద్ పిలుపునిచ్చారు.



## గ్రామపంచాయతీ కార్మికులకు అండగా ఉంటాం

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామెల్**

**శాలిగౌరారం విశాలభారతి:** శాలిగౌరారం మండల గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో మూడవరోజు నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు శనివారం మద్దతు ప్రకటించారు. మందుల సామేలు మాట్లాడుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని కెసిఆర్ ఇచ్చిన మాటలను అమలు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులు గుర్తుంచుకోవాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు అండగా ఉంటామని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామపంచాయతీ కార్మికులు బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడంతోనే తమ హక్కులను కాపాడుకోవచ్చని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు అండగా ఉంటానని వారి పోరాటంలో భాగస్వామ్యం అవుతానని మందుల సామేలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ మండల నాయకులు పాల్గొన్నారు.



## ప్రాజెక్ట్ కాలువ పూర్తికి రైతులు సహకరించాలి

**ఎమ్మెల్యే చిరుమర్తి**

**నార్కట్ పల్లి విశాలభారతి:** నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ నిర్మాణంలో భూమి కోల్పోతున్న రైతులు ప్రాజెక్ట్ పూర్తికి సహకరించాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా భూమి కోల్పోతున్న నార్కట్ పల్లి మండలం తిరుమలగిరి గ్రామం రైతులతో నార్కట్పల్లి లోని తన నివాసంలో మాట్లాడారు. భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులు పెద్ద మనసుతో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులకు అండగా ఉంటాం

- **కాసాని కిషోర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు**

**నడిగూడెం విశాలభారతి:** పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు అండగా ఉంటామని, సమ్మె విజయవంతానికి తమ వంతు కృషి చేస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోగల మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 3వ రోజున డివైఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు..ఈ సందర్భంగా కాసాని కిషోర్ మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, వారికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రతి ఆదివారం సెలవు దినంగా ప్రకటించాలని, పండగలకు ,జాతీయ పండుగలకు సెలవులు ఇవ్వాలని, 11వ పిఆర్సి ప్రకారం ప్రతి కార్మికులకు 25 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చనిపోయిన ప్రతి కార్మికుడికి దహన సంస్కారాల కోసం 30 వేల రూపాయలు, ఎక్స్ గ్రేషియా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని , మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న ఈ సమ్మెకు పలు సంఘాలు మద్దతుగా ఉంటాయని అవసరమైతే ప్రత్యక్ష కార్యక్రమాలకు పిలుపు నిస్తామని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని మార్చుకోకపోతే గద్ద దింపే వరకు పోరాటాలు ఆగవని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికులతో పెట్టుకున్న ఏ పార్టీలు మిగల లేదని జాగ్రత్తగా ఉండాలని వారి సందర్భంగా హెచ్చరించారు. మూడో రోజు చేరుకున్న దీక్షకు సిపిఎం మండల కార్యదర్శి బెల్లం కొండ సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న లు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కేశగానీ భద్రయ్య, అంజి నాగేశ్వరరావు, గ్రామ పంచాయతీ సిబ్బంది చిమట నాగరాజు ఖమ్మంపాటి మధుసూదన్, శ్రీకాంత్, తిరపయ్య, గురవయ్య సక్కుబాయమ్మ సురేష్ శ్రీను భాష తదితర గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## జిపి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**కోదాడ విశాలభారతి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు దీక్ష చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పక్షాన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వాలు వీరి సేవలను ఉపయోగించుకొని కేవలం శాలువా, పూలదండలతో సన్మానించి చేతులు దులుపుకుంటుందని నిత్యవసరాల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో కార్మికులు చాలీచాలని వేతనంతో దుర్భర జీవితం జీవిస్తున్నారని కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, సిఐటియు నాయకులు రాధాకృష్ణ, ఆవుదొడ్డి ధనమూర్తి, బాగ్దాద్, మాతంగి బసవయ్య, సైది బాబు, దాదావలి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజల మనసుల్లో

# బిజెపి కాంగ్రెస్‌కు స్థానం లేదు

- ప్రధాని మోడీ అబద్ధాలు చెప్పారు.
- అవినీతిలో కాంగ్రెస్ ని మించిన బిజెపి.
- రాహుల్, మోడీ ఇద్దరూ తోడు దొంగలే..
- ప్రజల మధ్య చిచ్చు పెట్టి.. ప్రభుత్వాలను కూల్చడమే బిజెపి సర్కార్ పని.
- కేసీఆర్ మాత్రమే.. బిజెపి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడబోతున్నారు.
- మంత్రి జగదీశ్వర్ రెడ్డి



**సూర్యాపేట-విశాలభారతి:**
వరంగల్ లో ప్రధాని మోదీ ప్రసంగంపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఆయన సూర్యాపేట లో మీడియా తో మాట్లాడుతూ ప్రధాని హోదాలో ఉన్న మోడీ..స్థాయిని తగ్గించుకొని అబద్ధాలు చెప్పారని విమర్శించారు.మరొసారి తెలంగాణ మీద, సిఎం కేసీఆర్ మీద మోడీ తన అక్కసు వెళ్లగక్కారన్నారు. అవినీతిలో బిజెపి, కాంగ్రెస్ ని మించి పోయిందని ఎద్దేవా చేశారు.మధ్యప్రదేశ్, గుజరాత్, కర్ణాటకలో జరిగిన అవినీతే బిజెపి పాలనకు సాక్ష్యం అని అన్నారు. తమ బండారం ఎక్కడ బయటపడుతుందనే భయం తోనే కేసీఆర్ కుటుంబంపై మోడీ అవాకులు, చెవాకులు పేలుతున్నారు.రాఫెల్ కుంభకోణం, బ్యాంకులకు లక్షల కోట్లు టోకరా బెట్టిన బడా బాబులే నీ కుటుంబ సభ్యులు అని ఆరోపించారు.కొద్దిమంది కోసం దేశాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు ప్రధాని మోదీ అన్నారు.కేంద్రం సహా బిజెపి పాలిత రాష్ట్రాల కంటే అన్ని రంగాల్లోనూ తెలంగాణ ముందంజలో ఉందన్నారు.. దీని కారణంగా నే తెలంగాణ పై ముఖ్యమంత్రి కేసీఆర్ పై అబద్ధపు ప్రచారానికి మోడీ శ్రీకారం చుట్టరాని అన్నారు.రాహుల్, మోడీ ఇద్దరూ తోడు దొంగలే అన్న మంత్రి దేశం నాశనానికి కారకులన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టి.. ప్రభుత్వాలను కూల్చడమే బిజెపి సర్కార్ పని అన్నారు.తెలంగాణ లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల మనసులో స్థానం లేదన్నారు. బిజెపి దుర్మార్గపు పాలనకు త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ చరమగీతం పాడబోతున్నారని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.



### తుంగతుర్తి నియోజకవర్గ బిఎస్పి

## కోశాధికారిగా కొమ్ము శ్రీకాంత్


**తుంగతుర్తి విశాలభారతి:** తుంగతుర్తి నియోజకవర్గం బిఎస్పి కోశాధికారిగా గోరంట్ల గ్రామానికి చెందిన కొమ్ము శ్రీకాంత్ ను ఆ పార్టీ నియోజకవర్గస్థాయి నాయకులు నియమించారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో నియోజకవర్గ కోశాధికారిగా కొమ్ము శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో బిఎస్పీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన నియోజకవర్గం తెలిపారు.



**కోదాడ విశాలభారతి:** మాదకద్రవ్యాల నియంత్రణ సమాజంలో అందరి బాధ్యత

## మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్తు బుగ్గిపాలు

అని బిఎంఎస్ జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసలైన బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణా అధికంగా జరుగుతుందని పోలీసు యంత్రాంగం దృష్టిసారించాలన్నారు. పోలీస్ యంత్రాంగానికి ప్రజలు సహకరించాలని కోరారు. పెడదారి పడుతున్న యువతకు కళాశాలల్లో కౌన్సిలింగ్ నిర్వహించాలని తల్లిదండ్రులు సైతం పిల్లల ప్రవర్తనపై దృష్టి సాధించాలని సూచించారు. యువతను పెడదోవ పట్టిస్తున్న వ్యాపార వర్గాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.



## సరోజినమ్మ కు నివాళులర్పిస్తున్న కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి

**నడిగూడెం విశాల భారతి:** మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి వెంకటనారాయణ తల్లీ శెట్టి సరోజినమ్మ దశదినకర్మలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి శనివారం పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం జడ్పిటిసి బాణాల కవిత నాగరాజ్, చిలుకూరు జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, చిలుకూరు మండల ఎంపీపీ ప్రశాంతి కోటయ్య బిఆర్ఎస్ నాయకులు వట్టికూటి చలపతి, కొత్తపల్లి తిరపయ్య నడిగూడెం మండలం యూత్ అధ్యక్షుడు ముత్యాల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**10వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలి**



**చిట్యాల విశాలభారతి:** కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10 వ తేదీన నల్లగొండ కలెక్టరేట్ ఎదుట జరిపే ధర్నా ను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుల్ల అచ్చాలు కోరారు.చిట్యాలలో శనివారం రోజు మామిడి హన్మంతు అధ్యక్షతన జరిగిన గీత కార్మిక సంఘం మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా మంత్రి కేటీఆర్ కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలను అందించాలని కోరారు. సంఘం మండల నాయకులు గునగంటి కృష్ణయ్య,ఊడుగు సత్తయ్య, మాదగోని దేవయ్య, అంతటి నర్సింహా,బూర్గు శ్రీను, బిక్షమయ్య,వెంకన్న పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్సార్ 74 వ జయంతి

**నూతనకల్ విశాలభారతి:** ఆంధ్ర ప్రదేశ్ మాజి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతిని నూతనకల్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం ఇమ్మారెడ్డి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల నాయకులు సురేందర్ ,శంబయ నాయుడు, సంద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు

**జఫర్‌గఢ్ విశాల భారతి:** జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో శనివారం కడియం అభిమానుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి 71వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు .ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి గాంధీ సెంటర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి గాంధీ సెంటర్ ఆవరణలో ఘనంగా వేడుకలను జరిపారు. అదేవిధంగా గాంధీ సెంటర్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కడియం అభిమానులు మాట్లాడుతూ కడియం శ్రీహరి భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు.అలాగే స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో తన అభిమానులు తన పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం చాలా సంతోషకరమని తన జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవినీతి లేకుండా ప్రజల అభివృద్ధి కొరకు నిత్యం పాల్పడేవాడని ఎల్లప్పుడూ తమ కుటుంబం పై నియోజకవర్గ ప్రజల ఆదరణ ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు.ఇంత పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించిన కడియం అభిమానులకు నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, కడియం ఫౌండేషన్ సభ్యులు,జిల్లా నాయకులు బానోత్ రాజేష్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మ రెడ్డి, మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య,జిల్లా నాయకులు కుల్ల మోహన్ రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి సర్పంచులు భూక్య పార్వతి రవి, గాదే పాక అనిత సుధాకర్ బాబు, గాదెపాక సువర్ణ, తులసమ్మ,అన్నెపు పద్మ అశోక్,సంపత్ రెడ్డి, మల్లయ్య,రాజేశ్వరి శ్రీనివాస్, జైపాల్ రెడ్డి ఆయా గ్రామాల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు కడియం శ్రీహరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బొగత జలపాతాన్ని సందర్శిస్తున్న పర్యటకులు

వాజేడు విశాలభారతి:ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం వద్ద పర్యాటకుల సందడి నెలకొంది.జలపాతం అందాలను తిలకిస్తూ సెల్ఫోన్లో బొగత జలపాతం ఫోటోలను చిత్రీకరించి ఆనందాన్ని పొందుతున్నారు సెకండ్ శనివారం కావడంతో పర్యాటకులు అత్యధికంగా తరలివచ్చారు. రాష్ట్ర నలుమూలల నుండి గాక ఆంధ్ర రాష్ట్రం ఛత్తీస్గఢ్ నుండి కూడా పర్యాటకులు అందాలను ఆస్వాదిస్తూ ఆహ్లాదాన్ని పొందుతున్నారు. కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో తరలివచ్చిన పర్యాటకులు బొగత జలపాత ప్రాంగణంలో రోజంతా గడిపి విందులు వినోదాలతో ఆనందం పొందుతున్నారు.బొగత జలపాతాన్ని సందర్శించిన పర్యటకులు బహుత లోయలో జలకలాడుతూ తల స్నానాలు చేస్తున్నారు. బొగత జలపాతానికి పర్యాటకుల తాకిడి రోజు రోజుకు పెరుగుతుంది కానీ ఇక్కడ అధికారులు మాత్రం పర్యాటకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలం అవుతున్నారు. సరైన సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి బోగత పర్యాటక కేంద్రం వద్ద సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సందర్శకులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

- టుటౌన్ సిఐ పి.నాగదుర్గా ప్రసాద్
- ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం
- కాలనీలలో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- విశ్వనాథ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభించిన సీఐ, ఎస్ఐ

**నల్లగొండ విశాలభారతి:** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర ఎంతో కీలకమని నల్లగొండ టు టౌన్ సీఐ పసుపులేటి నాగ దుర్గ ప్రసాద్, ఎస్ ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం పట్టణం లోని సాయి విశ్వనాథ కాలనీ లో ఏర్పాటు చేసిన 22 సీసీ కెమెరాలను సిఐ, ఎస్ ఐ లు ప్రారంభించి మాట్లాడుతూ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలు తగ్గడంతో పాటు నేరస్తులను వెంటనే గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. ఎన్నో కఠినమైన కేసులను సీసీ కెమెరాల ద్వారా చేదించడం జరిగిందని అన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, కాలనీ నిరంతరం సీసీ కెమెరాల నిఘా ఉంటుందన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసినా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. పట్టణంలోని కాలనీలతో పాటు వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడల్లలో స్వచ్ఛందం గా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సత్యనారాయణ, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ తీగల జాన్ శాస్త్రి, కౌన్సిలర్ ఇబ్రహీం, ఎస్సై సంపత్, సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ని ముట్టడిస్తాం

- మన ఊరు.. మన ఉషా కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష



**సుల్తానాబాద్ విశాలభారతి :** సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో 19వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష హాజర ప్రతి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ.. గర్రెపల్లి గ్రామంలో వడ్డెర కాలనీలో ఇండ్లు లేక,కటికదరిద్రమైన పరిస్థితిలో గుడిసెలలో జీవిస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వ స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తా అని మాట ఇచ్చి కేవలం హామీలకు మాత్రమే పరిమితమైందనిఅన్నారు. ప్రజల పక్షాన ప్రజల సమస్యలు తీర్చడానికి త్వరలోనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ని ముట్టడించి ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదో అని నిలదీస్తామని అన్నారు. రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు, వృద్ధులకు ఎన్నో పథకాల పేరుతో హామీలు ఇచ్చి విఫలమైన ఈ ప్రభుత్వం ఏం ముఖం పెట్టుకొని ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు?. బీఎస్పీ అధికారం లోకి రాగానే గర్రెపల్లిని మండలంగ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. వెనుకబడిన తరగతులు అణిచివేతకు గురవుతున్న తరగతులను ఉన్నత స్థాయికి చేర్చే దిశగా విద్య, వైద్యం, ఉద్యోగం, ఇల్లు, భూమి, పెన్షన్, రేషన్, రైతుల కోసం, యువకుల కోసం క్రీడా మైదానాలు ఏర్పాటు కోసం కేవలం బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే ప్రజలకు చేర్చే విధంగా చేస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఇన్చార్జి మొలుమూరి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ కోశాధికారి ఎండీ రియాజ్, మండల అధ్యక్షులు బోయిని రంజిత్, మండల కార్యదర్శి రమేశ్, మండల కోశాధికారి అల్లేపు చంద్రశేకర్, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రవికుమార్, జలపెల్లి మండల అధ్యక్షులు సి పెల్లి కొమురయ్య, బీఎస్పీ నాయకులు బొంకురి సాగర్, బొంకురి అన్వేష్, సుజిత్, మాతంగి శంకర్, బీవీఫ్ టీం కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘంట పూలమ్మకి నివాళుర్పించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

**నేరెడుచర్ల విశాలభారతి:** నేరెడుచర్ల మండలం ముకుందాపురం గ్రామం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఘంట చిన్న మల్లారెడ్డి తల్లి ఘంట పూలమ్మ మరణించడం జరిగింది. హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**కోదాడ విశాలభారతి :** ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ బిక్షం, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యు శ్రీనివాస రెడ్డిలు అన్నారు. జులై 23న హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోదాడ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు జాయింట్ యాక్షన్ ఫర్ రెస్టోరేషన్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ కమిటీ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో శనివారం భాగస్వామ్య ఉపాధ్యాయ సంఘాలు టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ సంఘాలతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ అమలుకై దేశ వ్యాప్తంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందని అందులో భాగంగానే ఈనెల 23న జరిగే సదస్సుకు ఎక్కువమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర స్పందన వేదిక ఉపాధ్యక్షురాలు కే ఏ మంగ, టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రామ నరసయ్య, నాయకులు నాగేశ్వరరావు, శ్రీదేవి, బి సైదులు, పిచ్చమ్మ, హనుమంతరావు, మండవ ఉపేందర్, సుధాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్, మోతిలాల్, బుచ్చయ్య, బాలరాజు, సతీష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**నకిరేకల్ విశాలభారతి:** అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసిన ఘనత వైయస్సార్ ది అని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దైద రవీందర్ అన్నారు. నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా దైద రవీందర్ , కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్ , ఆరోగ్యశ్రీ, 108, ఉచిత గృహాలు వంటి సంచలనాత్మక మైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి న్యాయం చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కే చెందుతుందని అన్నారు. ఆనాడు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో రెండు సార్లు అధికారంలోకి తెచ్చిన ఘనత వైయస్ఆర్ కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నామిరెడ్డి కృష్ణారెడ్డి, దోనాల సాయి రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ దైద స్వప్న , మహిళా కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవిక, మొహమ్మద్ సర్వర్ మియా, బీరవోలు ఉపేందర్ రెడ్డి, వంటెపాక నాగయ్య , యం.డి యూసుఫ్, టీపీసీసీ నకిరేకల్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్ మజీద్ యూత్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ మహేష్ గౌడ్, వంటెపాక సతీష్, చెరుపల్లి సైదులు, దైద సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# దల్సి మృతికి సంతాపం తెలిపిన వడ్త్య దేవేందర్ నాయక్

**మల్లేపెల్లి విశాలభారతి :** మల్లేపల్లి మండలం ఏపూరు తండాకు చెందిన రామావత్ నాగేశ్వర రావు తల్లి దల్సి మరణించారు. విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ బంజారా సేవా సంఘం నాయకులతో కలిసి వారి నివాసంలో దల్సి మృతికి సంతాపం తెలియజేస్తూ ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాగేశ్వరరావును వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. దేవేందర్ నాయక్ తో పాటు అధ్యక్షులు కేతావత్ లక్ష్మా నాయక్, ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, గోపాల్ సింగ్, ధరంసింగ్, నర్సింహ్మా నాయక్, పంతులాల్ తదితరులు ఉన్నారు.



# పారిశుధ్య కార్మికులకు అండగా పిల్లుట్ల రఘు

- ఓజో ఫౌండేషన్ ఇంచార్జి కుక్కల వెంకన్న

**హుజూర్ నగర్ విశాలభారతి:** మేళ్లచెరువు, చింతలపాలెం మండల కేంద్రాలలోని ఎంపీడీఓ ఆఫీస్ కార్యాలయలా ముందు ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కార్యక్రమనికి ఓజో ఫౌండేషన్ అధినేత ఆదేశాల మేరకు ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంచార్జి కుక్కల వెంకన్న పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వాళ్లకు 2 క్వింటాల బియ్యం, 20కేజీల పప్పు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కుక్కల వెంకన్న మాట్లాడుతూ ఈ రోజు గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయి అంటే దానికి కారణం పారిశుధ్య కార్మికులే కాబట్టి వారు ఈ రోజు కార్మికులు పడుతున్న ఇబ్బంది అందరికి తెలుసు అని అన్నారు. ఈ రోజులో రోజు వారి కూలి 700/ రూపాయలు అలాంటిది ఒక రోజుకు కూలి 300/రూపాయలకు పని చేయాలంటే వారి ఇల్లు గడవడమే కష్టంగా ఉంటుంది అని అన్నారు. తక్షణమే వారి న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించి జి ఓ నెంబర్ 60 ప్రకారం నెలకు 19600/ రూపాయలు ఇచ్చి వారిని గౌరవించాలి అని డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో రఘు అన్న ఎమ్మెల్యే అయినా తర్వాత పార్టీలకు అతితంగా ఏడు మండలలో ఉన్న పారిశుధ్య కార్మికులందరికి న్యాయం చేసే విదంగా కృషి చేస్తామన్నారు. అవసరమైతే తన సొంత ఖర్చులతో ఆదుకుంటారు అని చెప్పారు. రఘు అన్న లాంటి మంచి వ్యక్తిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రమేష్ రెడ్డి, యాకుబ్ బాబా, చిలక యేసు, ప్రశాంత్, రవి నాయక్, బాబు నాయక్, తులసిరాం, హనుమా నాయక్, రామకృష్ణ, పారిశుధ్య కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు వైద్యశాలలో జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందించాలి

పడిశాల రఘు


**కోదాడ విశాలభారతి:** సమాజ శ్రేయస్ కోసం నిత్యం పని పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రైవేట్ వైద్యశాలలో ఉచితంగా వైద్యం అందించేందుకు జర్నలిస్టులకు కోదాడ వైద్యులు సహకరించాలని నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు విజ్ఞప్తి చేశారు. శనివారం కోదాడ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జారీ చేసిన కార్డులను కొన్ని ప్రైవేట్ వైద్యశాలలో వైద్యులు ఉచితంగా ఓపి చూడడం లేదని ఐఎంఏ అధ్యక్షులుగా చొరవ తీసుకొని హెల్త్ కార్డుపై ఉచిత సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ల్యాబ్ లో పరీక్షలకు, మందుల కొనుగోలులో 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు.సమాజంలో వైద్యుల, జరలిస్టుల సేవలు ఎంతో కీలకం అన్నారు. వైద్యులకు జరలిస్టుల సహకారం అన్ని వేళ్ళాలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తోటపల్లి నాగరాజు, చెరుకుపల్లి శ్రీకాంత్, మాతంగి సైదులు, కోశాధికారి చీమ చంద్రశేఖర్, కార్యదర్శి శివదాసు శ్రీహరి, నజీర్, రాయల వెంకన్న, అశోక్ రెడ్డి, శ్రీను, మహమ్మద్, గడ్డం లక్ష్మీనారాయణ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# జన హృదయనేత వైయస్ ఆర్ చిరస్మరణీయుడు

**కోదాడ విశాలభారతి:** జన హృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు అన్నారు. శనివారం వైయస్సార్ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర గంధం యాదగిరి, శ్రీనివాసరెడ్డి, నాయకులు బాల్ రెడ్డి, పాలూరి సత్యనారాయణ, బాగ్దాద్, బాజన్, కోటేశ్వరరావు, వెంకటా చారి, మాతంగి బసవయ్య, సైదిబాబు, శోభన్ తదితరులు పాల్గొన్నారు.





# శెట్టి సరోజినమ్మ మృతి బాధాకరం

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**నడిగూడెంవిశాల భారతి:** శెట్టి సరోజినమ్మ మృతి బాధాకరమని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు దేవబత్తిని సురేష్ ప్రసాద్, చలపతి, గ్రామ శాఖ అధ్యక్షులు మొక్క రామయ్య, నాయకులు ఎలగొండ నాగేశ్వరరావు, శ్రీహరి,తిరపయ్య, లక్ష్మయ్య, మొక్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 14న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు

**తుంగతుర్తివిశాలభారతి:** ఈనెల 14న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని నియోజకవర్గస్థాయి తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం నియోజకవర్గ కేంద్రంలో ఆత్మీయ సమ్మేళన సదస్సును విజయవంతం చేయాలని రూపొందించిన వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా గణేష్ గడ్డ ఆలయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.కోటి 40 లక్షలతో అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పటాన్ చెరు, విశాలభారతి :** రుద్రారం శ్రీ సిద్ధి గణపతి దేవాలయాన్ని రాష్ట్రంలోనే ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద నున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఒక కోటి 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శనివారం ఉదయం స్థానిక ప్రజాప్రతిని ధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతో ప్రాశస్త్యం పొందిన సిద్ధి గణపతి దేవాలయాన్ని అం చలంచలుగా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 50 లక్షల రూపాయల సొంత నిధులను అయ్యప్ప, శివ, ఆంజనేయ స్వామి భక్తుల కోసం ధ్యాన మందిర నిర్మాణ పనులకు కేటాయించామని తెలిపారు. రాజ గోపురాల నిర్మాణాలకు కోటి యాభై లక్షల రూపాయల సొంత నిధులను అం దించామని పేర్కొన్నారు. నియోజకవర్గం లోని పురాతన ఆలయాలను జీర్ణోద్ధారణ చేయడంతో పాటు, నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు రాజు, హరి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, గాయత్రి పాండు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పాండు, సిఐ లాలు నాయక్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.



## ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్ రెడ్డికి..
### శుభాకాంక్షలు తెలిపిన గూడెం మధుసూదన్ రెడ్డి



**పటాన్ చెరువిశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా నియ మితులైన వి.భూపాల్ రెడ్డికి పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీ.విజయకుమార్ శనివారం భూపాల్ రెడ్డిని మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలి యజేశారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు సత్యనారాయణ, ప్రమోద్ గౌడ్, నాయకులు కంకర్ శ్రీను, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**చిట్యాల విశాలభారతి:** చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనర సింహ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖ ర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెలిమినేడు గ్రామంలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా మొదటగా గుర్తొచ్చేది వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేద, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్సార్ అని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్, రైతు రుణమాఫీ,104,108 ఇలాంటి పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతార ని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆరెగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగంప ల్లి కిషోర్ చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శిరబోయిన శ్రీనాథ్ యాదవ్ ఓబిసి మైనార్టీ సెల్ ఎండి జావిద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతటి శ్రీనివాస్ బుట్టి పెంటయ్య పల్లె మల్లేష్ మహంకాళి లింగయ్య మేడి యాదయ్య గోలే శంకరయ్య ఆదిపెల్లి యాదయ్య సుంకరి యాదగిరి తది తరులు పాల్గొన్నారు.

**చిట్యాల పట్టణంలో..**

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పోకల దేవదాసు పూల మాలలు వేసి నివాళులు నివాళులర్పిం చారు. అనంతరం దేవదాస్ మాట్లాడు తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ చేసిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా తీసుకొచ్చారని ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రేముడాల లింగస్వామి, నాయకులు జమాండ్ల శ్రీ నివాస్ రెడ్డి, జంపాల వెంకన్న, కందాటి రమేష్ రెడ్డి, ఎస్కే ఇబ్రహీం పాల శివకుమార్ పోకల యేసు రత్నం జిట్టా చిన్న స్వామి గంగాపురం గణేష్ ముత్తిరెడ్డి మాజీ సర్పంచ్ సూర్యపేట రవి నాయక్, తదితరు లు పాల్గొన్నారు.

# హజ్రత్ గరీబ్ షా వలి దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్







**ఉర్సు సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

**పటాన్ చెరు విశాలభారతి :** హజ్రత్ గరీబ్ షా వలి దర్గా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన హజ్రత్ గరీబ్ షా వాలి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో పాటు ప్ర భుత్వ సంక్షేమ పథకాల అమలులో తగు ప్రాధాన్యత ఇస్తున్నారrని తెలిపారు. అనంతరం దర్గా నిర్వాహ కులు ఎమ్మెల్యేనీ ఘనంగా సన్మానించారు.

**కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి..**


ఇటీవల అనారోగ్యానికి గురైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిటుకుల వెంకటేష్ ముదిరాజ్, శాంతం సత్యనారాయణల గృహాలకు వెళ్లి స్వయంగా పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి వెన్నుముకలా నిలిచే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్ర తినిధులు, పార్టీ మండలాల అధ్యక్షులు షేక్ హుస్సేన్, రాజేష్, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.



## పార్టీ విధేయులకు బీఆర్ఎస్‌లో గుర్తింపు

- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్
- మఠం బిక్షపతికి సన్మానించిన నీలం

**పటాన్ చెరువిశాల భారతి:** పార్టీ పట్ల నిబద్ధత విధేయతతో పనిచేసే బీఆర్ఎస్ కార్యకర్తల కు, ఉద్యమకారులకు కచ్చితంగా గౌరవం, గుర్తింపు ఉంటుందని బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమి తులైన మఠం బిక్షపతి శనివారం పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని నీలం మధు ముదిరాజ్ నివాసానికి వచ్చి కలిశారు. ఈ సంద ర్భంగా నీలం మధు మఠం బిక్షపతికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ లో తప్పక అవకాశాలు లభిస్తాయని, అందుకు మఠం బిక్షపతి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడమే ని దర్శనమని తెలిపారు. తన స్నేహితునికి చైర్మన్ గా నియమితులు కావడం పట్ల నీలం మధు సంతోషం వ్యక్తం చేశారు. ఆయనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మటన్ బిక్షపతి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి రాజకీయంలో ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఎప్పుడు ఎవరికీ అవకాశాలు కల్పించాలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలుసని, కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి సమయానుకూ లంగా పదవులు లభిస్తాయని చెప్పారు. మరో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడానికి, తెలంగా ణలో బీఆర్ఎస్ మూడో సారి గెలుపు కోసం కలి సికట్టుగా పని చేద్దామని నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు.



## ప్రధాని మోడీ సభకు తరలిన బీజేపి శ్రేణులు



**పటాన్ చెరువిశాలభారతి :** వరంగల్ లో శనివారం నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు రామచంద్రాపురం నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అం జిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వరంగల్ కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, మల్లేష్, భూపాల్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, శంభో రాజు, జగన్ గౌడ్, రమేష్ గుప్తా, రవీంద్ర నాయక్, వంశీ, నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సందీప్ రెడ్డి, నవీన్ రాజ్ తదితరు లు పాల్గొన్నారు.




## కాలనీలో పర్యటించిన కౌన్సిలర్ కాట సుధా

**పటాన్ చెరువిశాలభారతి :** అమీన్ పూర్ మున్సిపా లిటీ 15వ వార్డులోని పలు కాలనీలలో కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ శనివారం పర్యటిం చారు. వార్డ్ పరిధిలోని ఇక్రిసాట్ కాలనీ ఫేస్ 2, కె.ఎస్.ఆర్, ఎన్.ఆర్.ఐ ఆనంద్ నగర్ కాలనీలలో స్థానికులతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.



## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**బాల్కొండ విశాలభారతి:** దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను వైయస్సార్ తెలంగాణ పార్టీ బాల్కొండ నియోజ కవర్గ కోఆర్డినేటర్ పిప్పెర లావణ్య ఘనంగా ని ర్వహించారు.ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధాశ్ర మంలో పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భం గా పిప్పెర లావణ్య మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు.ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నేటి తరాలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని తెలిపారు. వీటిలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,108,104 వంటి సేవలు మరువలేనివి అన్నారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో రుణమాఫీ చేసి, ఉచిత కరెంటు ఇచ్చి రైతులు గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. అలాంటి మహా నాయకుడి పుట్టినరోజు జరుపుకో వడం ఎంతో ఆనందదాయకమన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన మళ్లీ రావాలంటే మనమం దరం వైయస్ షర్మిలని ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియో జకవర్గ మహిళా సంఘ అధ్యక్షురాలు లక్ష్మి,బా ల్కొండ నియోజకవర్గం బిసి సంఘ అధ్యక్షుడు అశోక్, వేల్పూర్ మండల అధ్యక్షుడు గంగాధర్, ఉపాధ్యక్షురాలు వెంకటమ్మ,బాల్కొండ మండల ఉపాధ్యక్షురాలు మహానంద,గట్టుపల్లి లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కత్తులు దూసిన రౌడీలు

**తీవ్ర గాయాల పాలైన ఓ యువకుడు.**



**నిజామాబాద్ బ్యూరో విశాలభారతి:**
నగరంలోని గౌతమ్ నగర్ లో శుక్రవారం రాత్రి రౌడీలు కత్తులు దూశారు. కుటుంబ పంచాయతీ పరిష్కారం కోసం జరిగిన చర్చలు కాస్త ఘర్షణకు దారి తీశాయి. వివరాల్లోకి వెళితే.. గౌతమ్ నగర్ కు చెందిన ఆజీముద్దీన్ అతడి భార్య సన మధ్య ఇటీవల విభేదాలు తలెత్తాయి. అజీముద్దీన్ సోదరి సమ్రీన్ తనయుడిని వారు దత్తత తీసుకున్నారు. దత్తత తీసుకున్న తనయుడిని తిరిగి ఇవ్వాలని లేకపోతే రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో దత్త పుత్రుడిని సనా తిరిగి ఇచ్చేం దుకు నిరాకరించింది. ఈ విషయంలో రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతు న్నాయి. నయీమ్, అవేజ్, షాదాబ్, సనాలు కలిసి అజీ ముద్దీన్ నివాసానికి వెళ్లారు. ఈ విషయంలో అజీ ముద్దీన్ కు అతని ఇంటికి వచ్చిన ముగ్గురికి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. సమస్య పరిష్కారం కోసం వచ్చిన ముగ్గురు తమ స్నేహితులైన అమీర్ అలియాస్ బర్సాత్ ఆమీర్, అర్మాన్ మాలిక్, ముద స్సిర్, సిరాజ్ మోహసిన్ లు అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో అజీముద్దీన్ ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో అతను ఇంట్లో లేకపోవడంతో అతడి తమ్ముడు మాజిద్ ఉండగా అవేజ్ కర్రలతో దాడి చేశాడు. బర్సాత్ ఆమెన్ తల్వార్ తీసి పొడిచాడు. ఈ ఘటనలో మాజీద్ చేతికి, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి.మాజీద్ ఒక్కసారిగా కేకలు వేయడంతో అందరూ అక్కడి నుంచి పరారయ్యా రు. ఈ మేరకు దాడి చేసిన వారిపై ఆరో టౌన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో బర్సాత్ అమీర్ ముదసీర్ లపై జంగల్ ఇబ్రహీం హత్య కేసులో రౌడీ షీట్ ఓపెన్ చేశారు.

నిందితులు గత నెల 1న హత్యకు గురైన ఆరీఫ్ డాన్ అనుచరులుగా పోలీసులు తెలిపారు. గాయపడిన మజీద్ ను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

# భద్రకాళీ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు

**పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ పండితులు**

**హన్మకొండ విశాల భారతి :** ప్రధాని మోదీ వరంగల్ చేరుకున్నారు. తొలిసారిగా వరంగల్ నగరాన్ని మోదీ సందర్శిస్తున్నారు. వరంగల్‌కు చేరుకున్న వెంటనే ఆయన నేరుగా భద్రకాళీ అమ్మవారి ఆలయానికి వెళ్లారు. అక్కడ అమ్మవారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పండితులు పూర్ణకుంభంతో మోదీకి ఘనస్వాగతం పలికారు. భద్రకాళి అమ్మవారిని దర్శనం చేసుకున్న మోదీ ప్రత్యేక పూజలు చేశారు. అక్కడే సుమారు 20 నిమిషాలు గడిపారు. వేదపండితులతో మాట్లాడారు. ప్రధానికి భద్రకాళీ అమ్మవారి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ ఆలయానికి చాలా ప్రాశస్త్యం ఉంది. దీనిని చోళుల కాలంలో నిర్మించారు. భద్రకాళీ అమ్మవారి ఆలయం నుంచి మోదీ నేరుగా హన్మకొండ అర్ట్స్ అండ్ సైన్స్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడ బీజేపీ విజయ సంకల్ప సభకు భారీ ఏర్పాట్లు చేసింది. ఇక్కడ జరగనున్న సభలో మోదీ ప్రసంగించనున్నారు. కాగా.. మోదీ రాక నేపథ్యంలో నగరాన్ని కమలనాథులు కాషాయమయం చేశారు. మోదీ ప్రయాణించే 27 కి.మీ. మేర భారీగా ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. మోదీ దృష్టిని ఆకట్టుకునేందుకు నేతలు నానా పాట్లు పడ్డారు. ఉదయం వారణాసి నుంచి హైదరాబాద్‌లోని హకీంపేట చేరుకున్న నరేంద్రమోదీని మంత్రులు, బీజేపీ అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆయన నేరుగా ప్రత్యేక హెలికాప్టర్‌లో మమూనూరు చేరుకున్నారు.



# ఆషాఢ బోనాలకు అన్ని ఏర్పాట్లు

**ప్రభుత్వం 15కోట్లు విడుదల: తలసాని**

**హైదరాబాద్ విశాల భారతి::** ఈ నెల 16 వ తేదీన నిర్వహించే ఓల్డ్ సిటీ ఆషాడ బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. శనివారం ఓల్డ్ సిటీ కి చెందిన ఉమ్మడి దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు 16 వ తేదీన జరిగే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలానే ఆలోచనతో వివిధ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించడం కోసం ప్రభుత్వం 15 కోట్ల రూపాయలను విడుదల చేసిందని వివరించారు. ఓల్డ్ సిటీలోని దేవాలయాలకు ఈ నెల 10, 11 తేదీల్లో ఆర్థిక సహాయం చెక్కులను అందజేస్తామని అన్నారు. ప్రయివేట్ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు.బోనాల ఉత్సవాల నిర్వహకులు ఏర్పాట్లపై అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాల కమిటీ అధ్యక్షులు భాస్కర్, మాజీ అధ్యక్షులు గాజుల అంజయ్య, రాకేశ్ తివారి, మధు యాదవ్, రాజరత్నం, సదానంద్ యాదవ్, మధు గౌడ్, హన్స్ రాజ్, వీరేంద్ర యాదవ్, గాజుల గబ్బర్, రాందేవ్ కుమార్ అగర్వాల్ పాల్గొన్నారు.

# అత్యధిక నిరుద్యోగం సృష్టించిన ఘనత మోడీదే

**హైదరాబాద్,విశాల భారతి:** దేశ చరిత్రలోకే అత్యధిక నిరుద్యోగం సృష్టించిన విఫల ప్రధాని మోడీ అని మంత్రి కేటీఆర్ విమర్శించారు. వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని ప్రసంగంపై కేటీఆర్ స్పందిస్తూ ప్రతివిమర్శలు చేశారు.కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రాష్ట్ర ప్రజల 45 ఏళ్ల కల. గుజరాత్‌కు ప్రధాని రూ.20వేల కోట్లతో లోకోమోటివ్ ఫ్యాక్టరీ ఇచ్చారు. ఇక్కడ రూ.520 కోట్లతో రైల్వే వ్యాగన్ రిపేర్ షాప్ పెట్టడం రాష్ట్ర ప్రజలను అవమానించడమే అవుతుంది. దేశ చరిత్రలోకే అత్యధిక నిరుద్యోగం సృష్టించిన విఫల ప్రధాని మోడీ అంటూ విమర్శలు చేశారు. కేంద్రం పరిధిలో 16 లక్షల ఖాళీలను ప్రధాని మోడీ భర్తీ చేయలేదు. తెలంగాణలో 2.20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను నింపిన మాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బిల్లులను ఆమోదించకుండా వర్సిటీల్లో ఖాళీల భర్తీని గవర్నర్ ఆపుతున్నారు. బిల్లులను అడ్డుకుంటున్న గవర్నర్‌కు ప్రధాని మోడీ ఒక మాట చెబితే బాగుండేదన్నారు. 15 వేల మంది స్థానికులకు ఉద్యోగాలిచ్చే బయ్యారం ఫ్యాక్టరీ గురించి ఒక్క మాట కూడా ప్రధాని మాట్లాడలేదు. నల్ల చట్టాలతో 700 మంది రైతులను పొట్టనబెట్టుకున్న ప్రధాని వ్యవసాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర ఏజెన్సీల బూచి చూపించి ప్రధాని చేసిన హెచ్చరికలకు మేం భయపడమని కేటీఆర్ విమర్శించారు.ప్రధాని మాదిరిగా అబద్దాలు చెప్పాలంటే చాలా ధైర్యం కావాలి. కార్పొరేట్ మిత్రులకు 12.5 లక్షల కోట్లు రుణాలు మాఫీ చేసిన మోడీ.. దేశంలోని రైతుల రుణాలన్నింటినీ మాఫీ చేసే అవకాశం ఉన్నా, ఎందుకని ఇప్పటిదాకా ఆ దిశగా నిర్ణయం తీసుకోలేదో చెప్పాలన్నారు. తెలంగాణలోని జాతీయ రహదారి ప్రాజెక్టులు, నూతన రైల్వే లైన్ల ఏర్పాటు, రైల్వే లైన్ల బలోపేతం వంటి అన్ని రకాల డిమాండ్లను మోడీ పక్కన పెట్టారు. తెలంగాణ పట్ల ఆయన ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యాన్ని, వివక్షను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. సరైన సమయంలో బిజెపికి గుణపాఠం చెప్పడం ఖాయం అని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ సభలో రాష్ట్ర ప్రభుత్వంపై అవాకులు, చవాకులు పేలారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. 9 ఏళ్లలో దేశ యువత కోసం చేసిన ఒక్క మంచి పనైనా ప్రధాని చెప్తే బాగుండేదంటూ సెటైర్లు వేశారు. ప్రధాన మంత్రి మోదీ స్పీచ్ మొత్తం అసత్యాలతో కొనసాగిందన్నారు. తెలంగాణకి వచ్చిన ప్రతిసారి కేవలం రాష్ట్ర ప్రభుత్వం పైన అవాకులు చవాకులు పేలడం, అసత్యాలు మాట్లాడడం అలవాటుగా మారిందని కేటీఆర్ అన్నారు. మన రాష్ట్రానికి ఏం చేయగలరో చెప్పకుండా, ఉపన్యాసం ఇచ్చి వెళ్లడం పరిపాటిగా మారిందన్నారు. గత 9 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని గుర్తుంచుకుని, బీజేపీ నిరంకుశ వైఖరిని గుర్తుంచుకొని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని రాష్ట్రం నుంచి తన్ని తరిమేస్తారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయలేదు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పునః ప్రారంభం కాలేదు. రాష్ట్రంలోని జాతీయ రహదారి ప్రాజెక్టుల నుంచి మొదలుకొని, నూతన రైల్వే లైన్లు ఏర్పాటు, రైల్వే లైన్ల బలోపేతం వంటి అన్ని రకాల డిమాండ్లను కేంద్రం పక్కన పెట్టడం రాష్ట్రంపై ప్రధానమంత్రి ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యాన్ని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. యువతకు బంగారు కాలం అని చెబుతున్న మోదీ 9 ఏళ్లలో యువతకు చేసిన ఒక్క మంచి పని ఉంటే చెప్పాలన్నారు. దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగం పెరిగిందని ప్రశ్నిస్తే.. పకోడీలు వేసుకోవడం కూడా ఉద్యోగమే అంటూ అవహేళన చేసిన వ్యక్తి ప్రధాన మంత్రి మోదీ అన్నారు. లక్షలాది ఉద్యోగాలను అందించే ఐటిఐఆర్ ప్రాజెక్టును ప్రభుత్వంలోకి రాగానే ప్రధాని మోదీ రద్దు చేశారని, ఈ మోసాన్ని ఎన్నటికీ తెలంగాణ యువత మరిచిపోదన్నారు. పిట్ట బెదిరింపులతో కలవరపడే ప్రభుత్వం, నేతలు తాము కాదన్నారు. కుటుంబ పాలన గురించి, అవినీతి గురించి మోదీ మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించడం కంటే దారుణం అన్నారు కేటీఆర్. పలు రాష్ట్రాల్లో బీజేపీ నేతల కుటుంబసభ్యులు కేంద్ర కేబినెట్లో మంత్రులుగా ఉన్నారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కుటుంబంగా, తెలంగాణ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి, అందరి అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాటు పడుతోందన్నారు.

# మోడీ సభను ఎందుకు బహిష్కరించారో చెప్పాలి



హన్మకొండ విశాల భారతి:



'వరంగల్ సభ సాక్షిగా కేసీఆర్‌పై యుద్ధం ప్రకటిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండిరటికీ దేశంలో భవిష్యత్ లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. మోదీ పర్యటనను అధికార పార్టీ ఎందుకు బహిష్కరించిందో చెప్పాలన్నారు. వరంగల్‌లో 3000 మందికిపైగా ఉద్యోగాలు వస్తాయి... రైల్వే మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్ పెడుతుంటే... దానికి వ్యతిరేకంగా బాయ్ కాట్ చేశారా అని సమాధానం చెప్పాలి. జాతీయ రహదారుల ద్వారా తెలంగాణ అభివృద్ధి కోసం ప్రారంభోత్సాలు చేయడానికి వస్తే బాయ్‌కాట్ చేశారా అని ప్రశ్నించారు. ఆరువేల కోట్లతో రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ పెట్టినందుకు బహిష్కరిస్తున్నారా అని ప్రశ్నించారు. హైదరాబాద్ నుంచి రెండు వందేభారత్ ట్రైన్‌లు ప్రారంభించడానికి వస్తే బహిష్కరిస్తున్నారా అని చెప్పాలి. ఈ రాష్ట్రంలో ఎవరినైనా బాయకాట్ చేయాలంటే ముందుగా కల్వకుంట్ల కుటుంబాన్ని బాయ్‌కాట్ చేయాలన్నారు. ఈ రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటానన్న వ్యక్తి దళితులకు మోసం చేసినందుకు బాయ్‌కాట్ చేయాలి. మూడు ఎకరాల స్థలం ఇవ్వకుండా మోసం చేసినందుకు దళిత సమాజం కేసీఆర్‌ను బాయ్‌కాట్ చేయనుంది. నిరుద్యోగ భృతిని ఇవ్వనందుకు తెలంగాణ యువత, నిరుద్యోగులు బహిష్కరించనున్నారు. పేపర్ లీక్ చేసిన మీ చేతకానితనం వల్ల నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకున్నారు. మజ్లిస్ సంస్థలను పెంచి పోషించినందుకు తెలంగాణ సమాజం బహిష్కరించాలరు. ఎరువులు ఫ్రీగా ఇస్తామన్నారు ఏమయ్యాయని ప్రశ్నించారు. రైతులు అప్పులు మాఫీ చేస్తామని చేయనందుకు మిమ్మల్ని బాయకాట్ చేస్తుంది. నిన్ను నీ కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడిరచి ఫామ్‌హౌస్‌కే పరిమితం చేయబోతున్నారని కిషన్ రెడ్డి అన్నారు. మా పోరాటం కొనసాగుతుంది. చాలా మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ప్రచారం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్నికల్లో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో గెలిచిన చరిత్ర ఉంది. ఏ రోజు కూడా కాంగ్రెస్‌తోకానీ, బీఆర్ఎస్‌తో కానీ బీజేపీ కలవదు, ఈ రెండు పార్టీలకు వ్యతిరేకంగా కొనసాగిస్తుంది. ఈ రెండు కుటుంబ పార్టీలు, అవినీతి పార్టీలు, డీఎన్ఏ ఒక్కటే. ఈ రెండు పార్టీలు తెలంగాణ నుంచే కాదు యావత్ దేశంలో భవిష్యత్ ఉండకూడదు. కాంగ్రెస్‌కు ఓటేసినా, బీఆర్ఎస్‌కు ఓటేసినా తెలంగాణకు అన్యాయం చేసినట్టే. వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలవక పోతే ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. సంక్షేమ పథకాలు కొనసాగించే పరిస్థితి లేదు.

# రూరల్ కాంగ్రెస్ క్యాడర్లో అయోమయం

- కాంగ్రెస్ టికెట్ కోసం ముగ్గురు పోటీ.
- కాంగ్రెస్ పార్టీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిపై డైలమా ?







**నిజామాబాద్, బ్యూరో విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి తనకే అధిష్టానం ఓకే చేసిందని చెప్పుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి బాజిరెడ్డి గోవర్ధన్ కు గట్టి పోటినిచ్చిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి తనకు టికెట్ వస్తుందని నమ్మకంతో ఉన్నారు. ఇదిలా ఉండగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, పీసీసీ కార్యదర్శి నగేష్ రెడ్డి సెగ్మెంట్‌లో ప్రచారం ప్రారంభించా రు. ఈ వారంలోనే తనకు పట్టున్న డిచ్‌పల్లి, మోపాల్ మండలాల్లో ప్రచార రథం ద్వారా బరిలో దిగారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే సముద్రం అంటుంటారు. అక్కడ అందరి అభిప్రాయాలు నిర్మోహమాటంగా చెప్పడం మొదలుకోని ఆ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులపై కామెంట్‌లు అలానే చేస్తుంటారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 7 మండలాల్లో కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ కోదవ లేదు. పలు గ్రామాలలో ఆ పార్టీకి ప్రజా ప్రతినిధులు ఉన్నారు. గతంలో గెలిచిన వారు కారెక్కినా ఓటు బ్యాంక్ మాత్రం బలంగా ఉంది. దానితో పాటు ఎవ్వరికి వారు సామాజిక లెక్కలు వేసుకుని ఎలక్షన్ లో తమ లక్‌ని పరిక్షిం చుకునేందుకు సిద్దమయ్యారు. కాంగ్రెస్ పార్టి నుంచి టికెట్ అశిస్తున్న కాంగ్రెస్ నాయకులు అంతా రూరల్ నియోజకవర్గానికి చెందిన వారే. దానికి తోడు ముగ్గురు కుడా రాజకీయ అనుభవం ఉన్నవారే. అందరిలో అరికెల నర్సారెడ్డి తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిచి నాటి సిట్టింగ్ ప్రభుత్వానికి షాకిచ్చిన చరిత్ర ఉంది. తెలంగాణ రాష్ట్ర సమితిలోకి వెళ్లకముందు కొన్ని రోజులు కాంగ్రెస్‌లో ఉన్న 2019లో మాత్రం కారెక్కారు. అక్కడ ఎలాంటి ప్రాధాన్యత దక్కకపోవడంతో తనకు పార్టీ అధినాయకత్వంపై నమ్మకం ఉందని తనకే టికెట్ వస్తుందని ధీమాతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ కోదవ లేదు. పలు గ్రామాలలో ఆ పార్టీకి ప్రజా ప్రతినిధులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టి నుంచి టికెట్ అశిస్తున్న కాంగ్రెస్ నాయకులు అంతా రూరల్ నియోజకవర్గానికి చెందిన వారే. దానికి తోడు ముగ్గురు కుడా రాజకీయ అనుభవం ఉన్నవారే. అందరిలో అరికెల నర్సారెడ్డి తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిచి నాటి సిట్టింగ్ ప్రభుత్వానికి షాకిచ్చిన చరిత్ర ఉంది. తెలంగాణ రాష్ట్ర సమితిలోకి వెళ్లక ముందు కొన్ని రోజులు కాంగ్రెస్‌లో ఉన్న 2019లో మాత్రం కారెక్కారు. అక్కడ ఎలాంటి ప్రాధాన్యత దక్కకపోవడంతో తన రాజకీయ గురువు మండవ ద్వారా కాంగ్రెస్ పార్టాలో చేరడమే కాకుండా టికెట్ రేసులో దూసుకెళుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర సాదన కోసం ఏర్పడిన బీఆర్ఎస్ ద్వారా రాజకీయ అరంగేట్రం చేసిన డాక్టర్ భూపతిరెడ్డి తెలంగాణ ఏర్పడిన తరువాత జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. కానీ రూరల్ నియోజకవర్గంలో బాజిరెడ్డితో పడక ఎకంగా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బాజిరెడ్డిపై కాంగ్రెస్ పార్టీ తరుపున గట్టిపోటీని ఇచ్చారు. తన రాజకీయ గురువు పార్టీని వీడిన అయన మాత్రం కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మార్కెట్ కమిటీపై నగేష్ రెడ్డిదే దశాబ్ద కాలంపాటు పెత్తనం నడిచింది. ఆర్థికంగా డోకా లేకున్న, రెడ్డి సామాజిక పరంగా ముగ్గురు కాంగ్రెస్ టికెట్‌ను అశ్రయిస్తున్నా రు. ముగ్గురిలో అధిష్టానం ఎవ్వరిని ఓకే చెస్తుందనే అంశం ఇప్పటి వరకు ఖరారు కాలేదు. కాని ఇప్పటికే ముగ్గురు ఎవ్వరికి వారు ప్రచార పర్వానికి రెడీ అవుతున్నారు. సోషల్ మీడియాలో తమదైన శైలిలో ప్రచారం చేసుకుంటున్నారు. నగేష్ రెడ్డి ఏకంగా ప్రచార రథం ద్వారా ప్రచార పర్వానికి తెర లేపడం రూరల్ కాంగ్రెస్ రాజకీయం రసకంధాయంలో పడింది. కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సర్వేలో రూరల్ టికెట్‌ను ఆశిస్తున్న అభ్యర్థుల భవితవ్యం ముడిపడి ఉండగా ప్రచార పర్వానికి తెర లేపడం మాత్రం కొత్త ట్రెండ్‌గా చెప్పాలి. కాని కాంగ్రెస్ క్యాడర్‌లో మాత్రం నియోజకవర్గ అభ్యర్థిపై ఎప్పుడు క్లారిటీ వస్తుందో అని ఎదురుచూస్తున్నారు.

- నిజామాబాద్ రూరల్ మండలంలో 138 మంది లబ్దిదారులకు గాను 115.27 ఎకరాలకు పోడు పట్టాలు పంపిణీ.
- నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో మూడు వేల ఎకరాలు... 1623 మంది గిరిజనులకు లబ్ది చేకూరానుంది.
- టిఎస్‌ఆర్టిసి చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.



# అడవి బిడ్డలకు అండా దండా సీఎం కేసీఆర్

**నిజామాబాద్ బ్యూరో విశాలభారతి:** అడవి బిడ్డలకు అండదండగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి అభివర్ణించారు.ఈ సందర్భంగా శనివారం ఆయన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. గిరిజన సోదర సోదరీమణులు, కొన్నేళ్ల నుండి పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజన బిడ్డలకు వారి భూమిని వారికి ఇవ్వాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి వల్లే నేడు నిజామాబాద్ రూరల్ గ్రామాలైన మల్కాపూర్ తండా, గాంధీనగర్, చక్రధర్ తాండ, మల్లారం, ధర్మారం తండా, నిజామాబాద్ రూరల్ మండలంలో 138 మంది లబ్దిదారులకు గాను 115.27 ఎకరాలకు పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది.

కేసీఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని స్పష్టం చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో అన్నదాతలకు అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి కృషిచేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. తెలంగాణలో వినూత్నపథకాలు అమలు చేస్తూ సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. కేసీఆర్ సర్కార్ పథకాల ద్వారా సమాజంలో ఉన్న 99 శాతం మంది లబ్ధి పొందారని, అన్నీ తిని కూడా కొందరు ప్రభుత్వాన్ని తిడుతున్నారని వీరిని ప్రజలే కట్టడి చేయాలని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపుని చ్చారు. ఇలాంటి సర్కార్‌ను దూరం చేసుకుంటే మనవి మళ్లీ పాత బతుకులే అవుతాయని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం లేకపోతే ప్రజలు అభివృద్ధికి దూరమవుతారని, ఆర్థికంగా దెబ్బతింటారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఎకరం ధర ఐదారు లక్షలు దాటలేదని, కానీ తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగ చేసేందుకు చేపట్టిన పథకాల ద్వారా పంటలు సమృద్ధిగా పండి భూముల ధరలు అమాంతం పెరిగాయన్నారు. ఈ లెక్కన ఇప్పుడిచ్చే పోడు భూముల విలువ ఎకరాకు 25 లక్షల వరకు పలుకుతుందన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజవకర్గంలో మొత్తం మూడు వేల మంది గిరిజనులకు గాను దాదాపు 1700 ఎకరాల పోడు భూములను పంపిణీ చేశారు. ఈ లెక్కన వీటి విలువ 425 కోట్ల వరకు ఉంటుందన్నారు.

పక్కన ఉన్న మహారాష్ట్రలో అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు చూస్తే మన ప్రభుత్వం మనకు చేస్తున్న మేలు ఎంతో అర్థమవుతుందన్నారు. మహారాష్ట్రను పాలిస్తున్న బీజేపీ ఇక్కడ ప్రభుత్వాన్ని విమర్శిస్తుందని, ఇక్కడి పథకాలన్నీ తీసుకుంటూనే తిడుతుంటారని, ఇలాంటి వారిని కట్టడి చేయాలన్నారాయన. ప్రజలు దీవిస్తేనే ఎమ్మెల్యే అవుతారని, తన వద్దకు ఏజెంట్లు మధ్యవర్తిత్వం చేయరని, నేరుగా ప్రజలే వచ్చి పనులు చేయించుకుని పోతారని చెప్పారు.

సీఎం కేసీఆర్ తీసుకున్న పోడు భూముల పట్టాల పంపిణీ నిర్ణయంతో గిరిజనుల అరవై ఏండ్ల కల నెరవేరిందన్నారు. పట్టాలు పొందిన పోడు రైతులకు రైతుబంధుతోపాటు రైతుబీమా వర్తిస్తుందని తెలిపారు. 500 జనాభా ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామాపంచాయతీల్లో నూతన భవనాల నిర్మాణానికి రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గిరిజల రిజర్వేషన్‌ను 10 శాతానికి పెంచిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు.

## ఆషాఢ బోనాలకు అన్ని ఏర్పాట్లు

**ప్రభుత్వం 15కోట్లు విడుదల: తలసాని**

**హైదరాబాద్ విశాలభారతి::** ఈ నెల 16 వ తేదీన నిర్వహించే ఓల్డ్ సిటీ ఆషాడ బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. శనివారం ఓల్డ్ సిటీ కి చెందిన ఉమ్మడి దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు 16 వ తేదీన జరిగే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానం అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలానే ఆలోచనతో వివిధ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించడం కోసం ప్రభుత్వం 15 కోట్ల రూపాయలను విడుదల చేసిందని వివరించారు. ఓల్డ్ సిటీలో ని దేవాలయాలకు ఈ నెల 10, 11 తేదీల్లో ఆర్థిక సహాయం చెక్కులను అందజేస్తామని అన్నారు. ప్రయివేట్ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. బోనాల ఉత్సవాల నిర్వహకులు ఏర్పాట్లపై అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాల కమిటీ అధ్యక్షులు భాస్కర్, మాజీ అధ్యక్షులు గాజుల అంజయ్య, రాకేశ్ తివారి, మధు యాదవ్, రాజరత్నం, సదానంద్ యాదవ్, మధు గౌడ్, హన్స్ రాజ్, వీరేంద్ర యాదవ్, గాజుల గబ్బర్, రాందేవ్ కుమార్ అగర్వాల్, మింటు తివారి తదితరులు పాల్గొన్నారు.






# అన్ని మంచి అవకాశాలే...

# రియల్ జోరులో రాజీ లేదు

## ఏటా పెరుగుతున్న ఓపెన్ ప్లాట్లకు ఆదరణ

**పెట్టుబడిగా భావించి ఓపెన్ ప్లాట్లను కొంటున్నారు**

**హైదరాబాద్ సోషల్ ఇన్ ఫ్రాతో మెరుగుపడుతున్న శివారు ప్రాంతాలు**

**రవాణా సదుపాయాలున్న లోకేషన్లలలో నిలకడగా క్రయవిక్రయాలు**

**రియల్ టాక్‌లో శతాబ్ధి టౌన్‌షిప్ ఫౌండర్ అండ్ ఎండీ కాసు శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్ వేదికగా నిర్మాణ రంగం శరవేగంతో అభివృద్ధి చెందుతోంది. అంతర్జాతీయ పెట్టుబడులు, మెరుగైన రవాణా సదుపాయాలు, పెట్టుబడికి భరోసాగా భావించి జనాలు రియల్ ఎస్టేట్ రంగం వైపు మొగ్గుచూపుతున్నారు. ముఖ్యంగా అభివృద్ధికి స్కోప్ ఉన్న ప్రాంతాలు, రవాణా సదుపాయాలు, వేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణ, పారిశ్రామికీకరణ ఓపెన్ ప్లాటింగ్ వైపు జనాలను ఆకర్షిస్తున్నాయి. ఇవే వ్యాపార అవకాశాలుగా భావించి హైదరాబాద్ వేదికగా ఓపెన్ ప్లాటింగ్‌లో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ శతాబ్ధి టౌన్ షిప్. సాధారణ రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ సంస్థగా మొదలై... అంచెలంచెలుగా ఎదిగి 18 ఏళ్లుగా 1800 ఎకరాల విస్తీర్ణంలో ఓపెన్ ప్లాట్లతో ప్రాజెక్టులను చేపట్టింది. అయితే రియల్ ఏస్టేట్ మార్కెటింగ్ రంగంలో ఉన్న లోటుపాట్లపై సమగ్రమైన అవగాహన కలిగి, కస్టమర్లకు మంచి ప్రాడక్టులను అందించే సంస్థలు లేవని నైతిక విలువలతో కూడిన సంస్థకు ఆదరణ ఎప్పటికీ ఉంటుందని భావించి సంస్థను స్థాపించి, నగరం నలుదిశలా వ్యాపారాన్ని విస్తరిస్తున్న ప్రముఖ రియల్ వ్యాపారి, శతాబ్ధి టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డితో ఈ వారం విశాలభారతి రియల్ టాక్.

అంతర్జాతీయ పెట్టుబడులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగడంతో.. స్థిరాస్తి రంగానికి ఎంతో లబ్ధి చేకూరుతుంది. దేశంలోని ఏ ప్రాంతంలో లేనట్లుగా హైదరాబాద్ నగరానికి పుష్కళమైన అవకాశాలు ఉన్నాయి. భారీ ల్యాండ్ బ్యాంక్, మెరుగైన మౌలిక వసతులు, పారిశ్రామికీకరణ, సమతుల పర్యావరణం వంటి అంశాలు రియల్ ఎస్టేట్ రంగానికి పునాదులైతే... పెట్టుబడికి భరోసాతో ఓపెన్ ప్లాట్లను కొనుగోలు చేస్తున్నారు. నగరానికి ఓవైపు అంతర్జాతీయ విమానాశ్రయం, వేలాది మందికి ఉపాధినిచ్చే ఫార్మా సిటీ, నిమ్జ్, ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా టెంపుల్ సిటీ వంటి అంశాలు హైదరాబాద్ రియల్ రంగానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్నాయి. దీనికి తోడు మెట్రో, ఎంఎంటీఎస్ వంటి రవాణా సదుపాయాలతో కొనుగోలుదారులు నగరం నలువైపులా ఉన్న మంచి లాభాలను అందించే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను వెదుకుతున్నారు. ఇవే అంశాలను పరిగణనలోకి తీసుకుని రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త వెంచర్లను మార్కెట్లోకి శతాబ్ధి తీసుకువస్తోంది.

**రియల్ ఎస్టేట్ రంగంలో శతాబ్ధి ప్రత్యేకం**

హైదరాబాద్ వేదికగా జరిగే రియల్ క్రయవిక్రయాల్లో శతాబ్ధి ఎంతో ప్రత్యేకం. కేవలం ఓపెన్ ప్లాటింగ్ రంగానికి ప్రాధాన్యతనిస్తూ ఇప్పటివరకు ప్రాజెక్టుల నిర్మాణం జరిగాయి. ఇప్పటివరకు పూర్తి చేపుకుంటు వస్తున్న ప్రాజెక్ట్ వివరాలు తిమ్మాపూర్ లో సంపద ,సంపద 2, సిల్వర్ ఓక్స్ 1.2 & 3, సువిధ మరియు సువిధ గ్రాండ్, కొత్తూరులో శతాబ్ధి వ్యాలీ, వ్యాలీ ఎక్స్టెన్షన్, మగధ,మగధ ఎక్స్టెన్షన్ మరియు సిల్వర్ కాస్ట్, తలకొండపల్లి కేశంపేట్ లో సిల్వర్ స్ప్రింగ్ గ్రాండ్ ఏ,బి,సి మరియు డి, సిల్వర్ స్ప్రింగ్ గ్రాండ్ 2, * షాద్ నగర్ లో వసుధ సిల్వర్ స్టోన్ ఏ,బి మరియు సి లు, బాలనగర్ లో సిల్వర్ ఎలైట్ మొగిలిగిద్దలో సిల్వర్ కౌంటీ వికారాబాద్ లో సిల్వర్ స్పేస్ ఇవే కాకుండా మరో 10కి పైగా ప్రాజెక్టులు విస్తరణ, కొత్త ప్రాజెక్టులను శతాబ్ధి టౌన్‌షిప్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం ఆన్ గోయింగ్ ప్రాజెక్టులలో షాద్ నగర్ కేంద్రంగా సిల్వర్ స్టోన్, పడకల్‌లో సిల్వర్ స్ప్రింగ్ గ్రాండ్ 2, శంషాబాద్ కేంద్రంగా సిల్వర్ ఓక్స్, సిల్వర్ కౌంటీ, సిల్వర్ ఎలైట్, సంపద ప్రాజెక్టులలో క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. పూర్తి స్థాయి రెసిడెన్షియల్ ప్రాజెక్టులను అన్ని అనుమతులు, పర్యావరణహితంగా, సకల సదుపాయాలను కల్పిస్తూ సొంతింటిని నిర్మించుకునేలా ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకురావడంలో శతాబ్ధి టౌన్ షిప్ ప్రత్యేకతను చాటుతూనే ఉంది.

**ప్రభుత్వ విధానాలతో మెరుగైన ఫలితాలు..**

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు హైదరాబాద్ రూపురేఖలనే మార్చివేస్తున్నాయి. ముఖ్యంగా నగర వ్యాప్తంగా ఎక్స్ ప్రెస్ హైవేలు, ఎయిర్ పోర్టు వరకు మెట్రో విస్తరణ, షాద్ నగర్ వరకు అందుబాటులో ఉన్న ఎంఎంటీఎస్ వంటి రవాణా సదుపాయాలు రాకపోకలను మెరుగుపరిచి దూరంతో సంబంధం లేకుండా నగరం విస్తరిస్తోంది. ఇప్పటికే ఓఆర్ఆర్ కేంద్రంగా వేలాది ఎకరాలు రెసిడెన్షియల్, ఇండస్ట్రీయల్ జోన్లుగా మారిపోయాయి. దీనికి కొనసాగింపుగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పాలన పరమైన సంస్కరణలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి మరింత బూస్టప్‌గా నిలుస్తున్నాయి. సీఎం కేసీఆర్ సారథ్యంలో తీసుకువచ్చిన టీఎస్ బీపాస్, రేరా అమలుతో



రియల్ ఎస్టేట్ రంగానికి క్రెడిబులిటీ పెరిగేలా చేసింది. రేరాను మరింత పకడ్బందీగా అమలు చేయడంతో మోసాలకు తావు లేని రియల్ క్రయ విక్రయాలు మరింత జోరుగా సాగుతాయి. దీంతో కస్టమర్లకు భరోసాతో కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తారు.

**కొత్త నిర్మాణ రంగంలోకి....**

ఇటీవల కాలంలో హైదరాబాద్ నగరవ్యాప్తంగా నిర్మాణ రంగం శరవేగంతో అభివృద్ధి చెందుతుంది. వెస్ట్ సిటీ తరహాలో అభివృద్ధి చెందుతున్న ఈస్ట్ సిటీ మారుతుంది. ఇప్పటికే టీసీఎస్, ఎయిరో స్పేస్ రాకతో ఆదిభట్లకు కొత్త కళను సంతరించుకున్నది. దీనికి తోడు ఫార్మా సిటీ రాకతో ఈ ప్రాంతం మరింత వేగంగా నిర్మాణ రంగం పుంజుకునే అవకాశం ఉంది. అందుకే ఆదిభట్ల వేదికగా శతాబ్ధి హోమ్స్ పేరిట తొలి ప్రాజెక్టును చేపట్టాం. 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో సువిశాలమైన లగ్జీరియస్ ప్లాట్లతో నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఇందులోనే రెండు డూప్లెక్స్ విల్లాలతో ప్రాజెక్టును చేపట్టాం. దశల వారీగా హైదరాబాద్ కేంద్రంగా రెసిడెన్షియల్ ప్రాజెక్టులను మార్కెట్లోకి తీసుకువచ్చే ప్రణాళికలు ఉన్నాయి.

**భవిష్యత్‌కు హైదరాబాద్ వేదిక**

దేశంలోని అన్ని మెట్రో నగరాలతో సమానంగా హైదరాబాద్ డె వలప్ చుందుతోంది. రియల్ ఎస్టేట్ రంగంలోనూ రెండో స్థానంలో నిలిచి, మెరుగైన సోషల్ ఇన్ ఫ్రా, అందుబాటు ధరల్లో ప్రాజెక్టులతో రియల్ క్రయవిక్రయాల్లో హైదరాబాద్ దూసుకుపోతూనే ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన మౌలిక వసతుల ప్రాజెక్టులతో నగరం మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తోంది. మరో దశాబ్ధం వరకు జరిగే రియల్ అభివృద్ధి ఫలాలను అందుకోవడంలో శతాబ్ధి ముఖ్య భూమికను పోషించనుంది.

### 18ఏళ్లలో 1800 ఎకరాలు

2007లో సాధారణ మార్కెటింగ్ సంస్థగా మొదలైన శతాబ్ధి టౌన్‌షిప్ ఈ రంగంలో ఉన్న లోటుపాట్లను సవరిస్తూ దూసుకుపోతుంది. ముఖ్యంగా మార్కెటింగ్ మోసాలకు తావివ్వకుండా చెప్పింది చేస్తూ... చేసిందే చెప్పినప్పడే వ్యాపారంలో విజయాలను సొంతం చేసుకోవచ్చు. అప్పడే కొనుగోలుదారులకు భరోసాతోపాటు, నమ్మకంతో మరోసారి శతాబ్ధి వైపు వచ్చేలా చేస్తోంది. ఇలా 18 ఏళ్లలో దాదాపు1800 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో హెచ్ఎండీఏ, డీటీసీపీ నిబంధనలకు లోబడి ఓపెన్ ప్లాట్లను డెవలప్ చేశాం. సిటీ చుట్టూరా విస్తరిస్తున్న అభివృద్ధి ప్రణాళికలతో హైదరాబాద్ మార్కెట్ ఎప్పటికీ విస్తరిస్తూనే ఉంటుంది. ఒకప్పుడు శంషాబాద్ ఎయిర్ పోర్టు ఒక్కటే ఐకానిక్ లాంటి ప్రాంతంగా ఉండేది. కానీ కాలక్రమంలో పదుల సంఖ్యలో ఇండస్ట్రీయల్ కేంద్రాలు రావడంతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం నూతనోత్తేజంతో దూసుకుపోతుంది.




### నగరానికి నలువైపులా అభివృద్ధికి ఆస్కారం

దేశంలో ఎక్కడా లేనట్లుగా భౌగోళిక స్వరూపం, అంతకు మించిన పుష్కళమైన ల్యాండ్ బ్యాంక్ హైదరాబాద్‌కు అత్యంత ప్రయోజనం కల్గించే అంశాలుగా మారాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని కంపెనీలు రావడంతో సిటీకి నలువైపులా ఇండస్ట్రీయల్ హబ్స్ విస్తరిస్తున్నాయి. శంషాబాద్ వేదికగా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు విస్తరించే, ఈస్ట్ సిటీ వేదికగా టీసీఎస్ ఆదిభట్ల, ఎయిరో స్పేస్ పార్క్, ముచ్చెర్ల ఫార్మా సిటీ ఉంటే... సంగారెడ్డి వైపు నిమ్జ్, వికారాబాద్ షాద్ నగర్ వైపు ఎలక్ట్రానిక్ పార్క్, శామీర్ పేట్, మేడ్చల్ కేంద్రంగా జీనోమ్ వ్యాలీ ఇలా నగరానికి నలు దిక్కులా పారిశ్రామీకకరణ జరుగుతూనే ఉంది. దీంతో ఉపాధి కోసం వచ్చిన స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేవారు కొందరైతే, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఓపెన్ ప్లాట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి కూడా హైదరాబాద్ వేదికగా ఓపెన్ ప్లాట్లను కొనుగోలు చేసే కస్టమర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది.



# రియల్ సమస్యల పరిష్కారానికి చొరవ

## నిర్మాణ రంగానికి ఊతమిచ్చేలా ప్రాధాన్యత

## రియల్ ఎస్టేట్ రంగ సంస్థలతో ప్రభుత్వం సమన్వయం

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని సీఎస్ శాంతకుమారి అన్నారు. డెవలపర్‌లకు తగిన అనుమతులను వేగంగా ఇచ్చేలా 20శాఖాధిపతులు, రియల్ ఎస్టేట్ రంగ సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సుదీర్ఘ కాలంపాటు జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో రియల్ ఎస్టేట్ రంగంలో ఎదురైతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి ప్రతినిధులు తీసుకువచ్చారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్), నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (NAREDCO), తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ (TBF), మరియు తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ (TDA) తో రియల్ ఎస్టేట్ పరిశ్రమ కోసం తెలంగాణ ప్రభుత్వం తొలిసారిగా ముఖ్య సమావేశాన్ని నిర్వహించింది. డెవలపర్‌ల ఇబ్బందులపై క్షేత్రస్థాయి అధ్యయనం, సమస్యలకు పరిష్కారాన్ని అన్వేషించడంలో కీలకం కానుంది.

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు టీఎస్ బీపాస్ సమీక్షలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు రామకృష్ణారావు మాట్లాడుతూ..“ ప్రభుత్వంలోని దాదాపు 20 శాఖలకు చెందిన అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం. రియల్ ఎస్టేట్ రంగంలోని సమస్యలను అర్థం చేసుకుని, పరిష్కరానికి వెదకడానికి అవకాశం దొరకుతుంది. టీఎస్‌బీపాస్ వంటి వ్యవస్థలను అమలు చేయడం ద్వారా ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ముందు వరుసలో ఉంది. అయినప్పటికీ వ్యవస్థలో ఇబ్బందులు లేకుండా చేయడానికి ఇంకా కొన్ని సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. మాస్టర్‌ప్లాన్, ధరిణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలను హైలైట్ చేశాం. తీవ్రస్థాయి అస్పష్టత వలన అనుమతులలో జాప్యం అవుతుంది. అనుమతుల ప్రక్రియను క్రమబద్ధీకరించేలా పలు సూచనలు చేశాం. దరఖాస్తుదారుల సందేహాలను పరిష్కరించడానికి, సమస్యలను సత్వర పరిష్కారానికి సాంకేతిక హెల్ప్‌డెస్క్‌లను సెటప్ చేయాలని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ కోరాం. ఈ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, ప్రాజెక్ట్ ఆమోదాలను వేగవంతం చేయడానికి, చట్టబద్ధమైన ప్రాజెక్ట్ ఆమోదాలను ప్రతిబింబించేలా టీఎస్ బీపాస్, టీఎస్ రేరాను అనుసంధానించాలని కోరాం. తమ సమస్యలకు పరిష్కారంగా టీఎస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రాష్ట్రంలో నెలకొన్న రియల్ సమస్యలను జాబితా రూపంలో అందించాం. రాష్ట్రంలో వ్యాపార వాతావరణాన్ని మరింత మెరుగుపరచడంలో సహాయపడటానికి రాబోయే కాలంలో సానుకూల పురోగతిని చూడగలుగుతాం'' అని ఆశిస్తున్నాం.

సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, హైదరాబాద్ వాటర్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్, ల్యాండ్ రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, టీఎస్ రేరా చైర్పర్సన్ ఎన్ సత్యనారాయణ, జీహెచ్ఎంసీ కమిషనర్, హెచ్ఎండీఏ,జీఎస్టీ, ఫైర్ సేఫ్టీ, విద్యుత్ శాఖ, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్, టీఎస్ఐఐసీ, నీటిపారుదల, మైనింగ్, పీసీబీ, లేబర్, కలెక్టరేట్, పోలీసు శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. రియల్ ఎస్టేట్ డెవలపర్స్ తరపున క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రామకృష్ణారావు, తెలంగాణ నారెడ్కో ప్రెసిడెంట్ సునీల్ చంద్రారెడ్డి, తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి వి రావు, తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు , క్రెడాయ్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ జి ఆనంద్ రెడ్డి, క్రెడాయ్ హైదరాబాద్ ట్రెజరర్ ఆదిత్య గౌరా, విజయ్ సాయి మేక, సెక్రటరీ జనరల్, నార్కెడో తెలంగాణ ప్రతినిధులు పాల్గొన్నారు.



**తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి వి రావు మాట్లాడుతూ..**

“చాలా వరకూ నూతన డెవలప్మెంట్స్ జరుగుతున్న ప్రాంతాల్లో వరద నీటి కాలువలు, మురుగునీటి నెట్‌వర్క్ లేదు. భారీ వరదలు వచ్చినప్పుడు నీరు ప్రవహించేందుకు అవకాశం లేక నీట మునుగుతున్నాయి. వర్షపు నీటితో కొన్ని ప్రాజెక్టులు ముంపునకు గురవుతున్నాయి. మురుగు నీరు ప్రవహించేలా మార్గాలను అభివృద్ధి చేసేలా అధికారులను కోరారు. సోలార్ పివి, సోలార్ వాటర్ హీటర్ వ్యవస్థ ఉండాలనే నిబంధన ఉంది. కానీ వాటి సామర్థ్యం సూచించబడలేదు. హైరైజ్ ప్రాజెక్టులలో సోలార్ వాటర్ హీటర్ సాధ్యం కాదని గమనించాలి. ఈసీబీసీ, సౌర వ్యవస్థ నుంచి 20% అవసరమైన వేడి నీటిని సిఫార్సు చేస్తుంది. పరిమితమైన రూఫ్ టాప్ లభ్యత మరియు రీసర్క్యులేషన్ పంపులు మొదలైన వాటితో అభివృద్ధి చేయడం కొంత కష్టం అవుతుంది. సోలార్ హాట్ వాటర్‌కు బదులుగా రూఫ్ కవరేజీ శాతం ఆధారంగా సామర్థ్యం కలిగిన సోలార్ పీవీని సూచించాలి” అని అభ్యర్థించాం.

**తెలంగాణ రాష్ట్ర నారెడ్కో ప్రెసిడెంట్ సునీల్ చంద్రారెడ్డి మాట్లాడుతూ**

“నగరం వృద్ధి చెందడానికి, వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, అనుమతుల ప్రక్రియను క్రమబద్ధీకరణ, అభివృద్ధిని వేగవంతం చేసేలా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి కొన్ని సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. మాల్స్, మల్టీప్లెక్స్‌లకు పోలీసు ఎన్‌ఓసీ చాలా అవసరం, ప్రాజెక్ట్ ప్రారంభంలో, కార్యకలాపాలను ప్రారంభించేందుకు 11 అనుమతులు అవసరం. ఆ విషయాన్ని పునఃపరిశీలించి, క్రమబద్ధీకరణ కోసం ఒక ప్రక్రియను అభివృద్ధి చేయాలని కోరాం. ధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలు, సాంకేతిక అంశాలు పరిశీలించడానికి పూర్తి స్థాయి అధికారిని నియమించాలని కోరాం." అని అన్నారు.

**తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ**

“ భవనం అనుమతి తో పాటుగా బోర్‌వెల్‌లు, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్‌లు మొదలైన వాటికి అవసరమైన అనుమతులను నిర్ధారించడం ద్వారా టిఎస్-బిపాస్‌లో సమీకృతం చేయాలి. 10% తనఖా విషయంలో ప్రతి వాటాదారుకు కలిగించే నష్టం అంశాన్ని కూడా పరిశీలించాలి. ఓసీ తర్వాత విడుదల చేయబడిన యూనిట్లను విక్రయించడంలో ఇబ్బందులు వస్తున్నాయి. దీంతో జీఎస్టీ ఆదాయాన్ని సైతం కోల్పోవాల్సి వస్తుంది. వ్యాపారాన్ని సులభతరం చేయడానికి సహాయపడుతుందని మేము ఆశిస్తున్నాము...
" అని అన్నారు.





# దేశానికి హైదరాబాద్ ఆదర్శం

## రియల్ అభివృద్ధితో ఇతర రాష్ట్రాల రియల్ సంస్థల ఆసక్తి.. క్రెడాయ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పర్యటన


## సిటీకి రానున్న పలు రాష్ట్రాల క్రెడాయ్ ప్రతినిధుల బృందం

శరవేగంతో అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరాన్ని రియల్ ఎస్టేట్ విస్తరణను అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాలకు బిల్డర్లు, డెవలపర్లు రానున్నారు. క్రెడాయ్ ఇండియా ఆధ్వర్యంలో జరగనున్న ఈ స్టడీ టూర్లో హైదరాబాద్ వేదికగా నిర్మాణం జరుగుతున్న హైరైజ్ ప్రాజెక్టులు, లగ్జీరియస్ గేటెడ్ కమ్యూనిటీలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు, నగర ప్రజల జీవన ప్రమాణాలను పెంచేలా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై అధ్యయనం చేయనున్నారు.

తొమ్మిదేళ్లుగా క్రమక్రమంగా ఊహకందని రీతిలో అభివృద్ధి చెందుతోంది. ప్రణాళిక బద్ధమైన ప్రభుత్వ నిర్ణయాలు, మెరుగైన మౌలిక వసతులు, ఇండస్ట్రీయల్ ఫ్రెండ్లీ విధానాలు హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి సాయపడుతున్నాయి. ఇవే అంశాలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఇతర రాష్ట్రాల రియల్ నిపుణులను ఆకర్షిస్తోంది. ఇప్పటికే దేశ, విదేశాలకు చెందిన రియల్ ఎస్టేట్ సంస్థలు హైదరాబాద్ వేదికగా నిర్మాణ కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతుండగా... క్రెడాయ్ ఇండియా స్టడీ టూర్ ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. ఢిల్లీ, ముంబాయి, గుర్గావ్, బెంగళూరు నగరాలకు ధీటుగా హైదరాబాద్ రియల్ వ్యాపారం విస్తరించడంతో ఈ రంగంలో పుష్కళమైన అవకాశాలు వస్తున్నాయి.ఐటీ, ఫార్మా, హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్, డేటా సెంటర్ల వంటి ఎన్నో రంగాల్లో హైదరాబాద్‌కు వేల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడి రియల్ ఏస్టేట్ కూడా బలపడతుంది. ఏటా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రియల్ రంగంలో డిమాండ్ కూడా పెరుగుతుంది. డిమాండ్‌కు తగినట్లుగా లగ్జరీ విల్లాలు, హైరైజ్ భవనాలు, విశాలమైన బిల్డింగులు, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు, విల్లా ప్లాట్ల నిర్మాణం జోరుగా సాగుతున్నాయి. ఇతర రాష్ట్రాల కంటే భూముల ధరలు తక్కువగా ఉండటంతో స్థిరాస్తుల లభ్యత, నిర్మాణ శైలిలో వైవిధ్యంతో హైదరాబాద్ ప్రత్యేకతను చాటుకుంటుంది. ఇవే అంశాలు రియల్ ఎస్టేట్ రంగంలోనూ మహానగరాన్ని అగ్రస్థానంలో నిలుపుతుండగా, దేశవ్యాప్తంగా రియల్ వ్యాపార సంస్థలు, నిపుణులను ఆసక్తిని పెంచుతున్నాయి.

### 250 మంది ప్రతినిధుల బృందం

దేశంలో రియల్ ఎస్టేట్ తీరుతెన్నులను అధ్యయనం చేసేందుకు క్రెడాయ్ ఇండియా ఏటా జాతీయ, అంతర్జాతీ స్టడీ టూర్లను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ రంగంలో ట్రెండింగ్ నగరంగా ఉన్న హైదరాబాద్ రియల్ గ్రోత్‌ను అధ్యయనం చేసేందుకు క్రెడాయ్ ఇండియాకు చెందిన పలు రాష్ట్రాల చాప్టర్ల ప్రతినిధులతో ప్రత్యేక విజిటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. గతంలో మహారాష్ట్ర క్రెడాయ్ యూత్ వింగ్ సందర్శించగా, ఇదే తరహాలో దేశంలోని ప్రధాన రియల్ ఎస్టేట్ కేంద్రాలుగా ఉన్న ముంబాయి, గుర్గావ్, ఢిల్లీ వంటి ప్రాంతాల నుంచి రియల్ నిపుణులు, వ్యాపారులు, యంగ్ ఆంత్రప్రెన్యూర్లు హైదరాబాద్‌కు రానున్నారు. ఈ స్టడీ టూర్‌లో 250 మంది రియల్ ఎస్టేట్ ప్రతినిధులు హాజరవుతారని క్రెడాయ్ వర్గాలు వెల్లడించాయి. రియల్ ఎస్టేట్ రంగంలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించే క్రమంలో ఏటా దేశంలోని అత్యంత ఆదరణ, ఇండస్ట్రీ గ్రోత్ ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసుకొని పర్యటిస్తుంటారని క్రెడాయ్ ఇండియా జాతీయ కార్యదర్శి గుమ్మి రాం రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ మార్పులపై అవగాహన కల్పించేందుకు ఈ టూర్ సాయపడుతుందన్నారు. హైదరాబాద్ నగరంలోని విల్లాలు, లగ్జరీయస్ గేటెడ్ కమ్యూనిటీలు, హైరైజ్ నిర్మాణాల ప్రాజెక్టులను సందర్శించి నిర్మాణ రంగంలో వస్తున్న మార్పులపై అవగాహన పొందేందుకు సాయపడుతుందని తెలిపారు.



# బ్రో ఫస్ట్ సింగిల్

తెలుగు సినీ పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, పవన్ కళ్యాణ్-సాయి ధరమ్ తేజ్ ద్వయం మొదటిసారి కలిసి నటిస్తున్న 'బ్రో' చిత్రం కోసం జీ స్టూడియోస్‌తో చేతులు కలిపింది. సముద్రఖని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించిన ఈ సినిమా జూలై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన క్యారెక్టర్ పోస్టర్లు, ప్రోమోలు, టీజర్‌కు అద్భుతమైన స్పందన రాగా, ఈరోజు 'బ్రో' నుండి మొదటి సింగిల్ విడుదలైంది. ఎస్ థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ లపై తెరకెక్కించిన 'మై డియర్ మార్కండేయ' పాటను రేవంత్, స్నిగ్ధ శర్మ ఆలపించారు. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ పాటకు గణేష్ స్వామి, భాను నృత్యరీతులు అందించారు. చిత్రం కోసం ప్రత్యేకంగా నిర్మించిన విలాసవంతమైన పబ్ సెట్‌లో ఈ పాట చిత్రీకరించబడింది. సమయం మరియు జీవితం గురించి లోతైన భావంతో నిండిన ఈ పాట, సందేశాన్ని ఇవ్వడంతో పాటు అందరూ కాలు కదిపేలా ఉంది. మై డియర్ మార్కండేయ పాట "కమాన్ కమాన్ డ్యాన్స్ బ్రో.. యమ్మా యమ్మా బీట్స్ బ్రో.. జిందగీనే జూక్‌బాక్స్ బ్రో" అంటూ ట్రెండీగా ప్రారంభమైంది. స్టైలిష్ అవతార్‌లో కనిపించిన సాయి ధరమ్ తేజ్ తనదైన నాట్యంతో ఆకట్టుకున్నారు. అద్భుతమైన సినిమాటోగ్రఫీ మరియు ప్రొడక్షన్ డిజైన్ తో కన్నుల పండుగలా ఉంది పాట. తన చరిష్మాతో తెరకు నిండుతనం తీసుకొచ్చే పవన్ కళ్యాణ్ రాకతో పాట ఊపందుకుంటుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. "మై డియర్ మార్కండేయా.. మంచి మాట చెప్తా రాసుకో.. మళ్లీ పుట్టి భూమికి రానే రావు నిజం తెలుసుకో.. పక్క దిగి నిద్రలేచే ప్రతిరోజు పండగ చేసుకో.." అనే పంక్తులు ఆయన వ్యక్తిత్వానికి, పాత్రకు సరిగ్గా సరిపోయేలా ఉన్నాయి.



# పుష్ప-2లో ఊర్వశి రౌతేలా ?

పుష్ప 'లోని 'ఊ అంటావా ఊ ఊ అంటావా..' పాటలో అద్భుత నర్తనతో సమంత విమర్శకుల ప్రశంసలు అందుకుంది. మూడు నిమిషాల ఐటమ్ నంబర్ కోసం 5 కోట్లు వసూలు చేసిందని కథనాలొచ్చాయి. ఇంతకుముందు సుభాష్ కె ఝా చాటింగ్ సెషన్ లో వెల్లడైన వివరాల ప్రకారం.. ఊ అంటావా డ్యాన్స్ నంబర్ కోసం సమంత డిమాండ్ ను నెరవేర్చేందుకు నిర్మాతలు చాలా దిగి వచ్చారు. సామ్ ఐటమ్ నంబర్ లో నర్తించేందుకు చాలా అయిష్టంగా ఉంది. దీంతో తనను ఒప్పించేందుకు చిత్రకథానాయకుడు అల్లు అర్జున్ వ్యక్తిగతంగా మాట్లాడేందుకు ప్రయత్నించాడు. ఆ 3 నిమిషాల డ్యాన్స్ నంబర్ కోసం చివరికి దాదాపు 5 కోట్ల రూపాయలు చెల్లించాల్సి వచ్చిందని కథనాలొచ్చాయి. అంతేకాదు ఊ అంటావా సాంగ్ లో కొన్ని నృత్య కదలికల విషయం లో సామ్ కు కొన్ని అభ్యంతరాలున్నాయి. కానీ క్రమంగా గాడి లోకి వచ్చింది. ఒక్క స్టెప్ ని కూడా మార్చమని డిమాండ్ చేయలేదు.. అని వెల్లడైంది. అయితే సమంత కు ధీటుగా ఇప్పుడు బాలీవుడ్ ఐటమ్ గాళ్ ఊర్వశి రౌతేలా పుష్ప 2లో ఐటమ్ నంబర్ కోసం భారీ మొత్తాన్ని డిమాండ్ చేస్తోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. మెగాస్టార్ చిరంజీవి వాల్తేరు వీరయ్యలో ఐటమ్ నంబర్ కోసం సుమారు 1.5 కోట్లు వసూలు చేసిన ఈ బ్యూటీ అంతకుమించి డిమాండ్ చేస్తోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. నిజానికి ఐటెమ్ నంబర్ తో హై స్టాండర్డ్ సెట్ చేసిన సమంతా రూత్ ప్రభుతో ఊర్వశిని పోల్చగలమా? ఎవరైనా స్ట్రెయిట్ కథానాయికతో సమానంగా ఊర్వశి ఇమేజ్ ని పోల్చగలమా? ఒకవేళ ఇదే నిజమైతే బాలీవుడ్ నుంచి ఎవరైనా మెయిన్ స్ట్రీమ్ కథానాయిక ను పుష్ప ఐటమ్ నంబర్ కి ఒప్పింపజేయడమే కరెక్ట్ కదా? అని అభిమానులు సూచిస్తున్నారు. బాలీవుడ్ లో కిల్లర్ బ్యూటీ కత్రిన కైఫ్.. భూమి పెడ్నేకర్.. హ్యూమా ఖురేషి లాంటి భామలు ఐటమ్ నంబర్లతో అదరగొడుతున్నారు. అలాంటి డిమాండ్ ఉన్న మెయిన్ స్ట్రీమ్ నాయికల ను ఎంపిక చేయడం కరెక్ట్ కదా? అని కూడా కొందరు విశ్లేషిస్తున్నారు.

# 'ఖుషి' సెకండ్ సింగిల్ 'ఆరాధ్య' సాంగ్ పోస్టర్



డాషింగ్ హీరో ది విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటిస్తున్న చిత్రం ఖుషి. ఇప్పటికే ఈ సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫస్ట్ సింగిల్ నా రోజా నువ్వే అంటూ మేకర్లు సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. విజయ్, సమంత ల కెమిస్ట్రీ ఈ సినిమాకు హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది. లవ్ స్టోరీ, ఎమోషనల్ స్టోరీని తీయడంలో శివ నిర్వాణ మార్క్ ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. మరోసారి శివ నిర్వాణ తన మ్యాజిక్ చూపించేందుకు రెడీగా ఉన్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఖుషి చిత్రం నుంచి ఆరాధ్య అనే సాంగ్‌ను రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటిస్తూ మేకర్లు ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో సమంత, విజయ్‌లు ఎంతో కూల్‌గా కనిపిస్తున్నారు. ఒకరి చేతిని ఒకరు పట్టుకుని నవ్వులు చిందిస్తూ కనిపిస్తున్నారు. ఆరాధ్య అంటూ సాగే ఈ పాట ప్రోమోను సోమవారం నాడు, పాటను బుధవారం నాడు విడుదల చేయబోతోన్నట్టుగా మేకర్లు ప్రకటించారు. ఇప్పటికే 'నా రోజా నువ్వే' అనే పాటు యూట్యూబ్‌లో సెన్సేషన్‌గా మారింది. వంద మిలియన్లకు చేరువలో ఉంది. ఇప్పుడు ఈ సెకండ్ సింగిల్ 'ఆరాధ్య'తో మరో సారి 'ఖుషి' సినిమా ట్రెండ్ అవ్వడం ఖాయం. చార్ట్ బస్టర్ లిస్ట్ లో ఆరాధ్య పాట కూడా చేరనుంది. తెలుగుతో పాటు తమిళ్, మళయాల, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయబోతోన్నారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్లస్. సెప్టెంబర్ 1న ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయనున్నారు.

# 'రంగబలి' నాకు మరో బ్లాక్ బస్టర్

: హీరో నాగశౌర్య



యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగశౌర్య, కొత్త దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహించిన కంప్లీట్ ఎంటర్టైనర్ 'రంగబలి'తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఎస్ ఎల్ వి సినిమాస్ పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ చిత్రంలో యుక్తి తరేజ కథానాయికగా నటించారు. జూలై 7న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి 'భలే' ఎంటర్ టైనర్ గా నిలిచి బ్లాక్ బ్లాక్ విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. సక్సెస్ మీట్ లో హీరో నాగశౌర్య మాట్లాడుతూ.. రంగబలి చూసి ఆదరిస్తున్న ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. పవన్ చాలా మంచి సినిమా తీశారు. చాలా మంచి కథ చెప్పారు. ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు. 'ఛలో' తర్వాత నాకు రంగబలి మరో బ్లాక్ బస్టర్. ఈ విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు మరోసారి కృతజ్ఞతలు'' తెలిపారు. దర్శకుడు పవన్ బాసంశెట్టి మాట్లాడుతూ..రంగబలి చిత్రాన్ని ప్రేక్షకులు అన్ని చోట్ల ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా చూస్తున్నంత సేపు పడిపడి నవ్వుతున్నారు. నాగశౌర్య అన్నకి, నిర్మాత సుధాకర్ గారికి కృతజ్ఞతలు. ఈ విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' తెలిపారు.



# ఆమెని రీచ్ కాలేని తమన్నా..!

ఒకప్పుడు అంటే సినిమాల్లో స్పెషల్ ఐటం సాంగ్స్ కోసం ప్రత్యేకమైన డ్యాన్సర్స్ ఉండేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది స్టార్ హీరోయిన్స్ తోనే ఆ స్పెషల్ సాంగ్స్ చేయిస్తున్నారు. స్టార్ హీరోయిన్స్ ఈ స్పెషల్ సాంగ్స్ చేయడం వల్ల సినిమాకు ఎంతోకొంత ప్లస్ అవుతుందన్న భావనతో ఈ సాంగ్స్ వారితో చేయిస్తున్నారు. అయితే ఈ స్పెషల్ సాంగ్స్ విషయంలో కూడా ఎంత ఆఫర్ ఇచ్చినా చేయనని చెప్పే భామలు ఉన్నారు. ముఖ్యంగా కెరీర్ లో అవకాశాలు కాస్త సన్నగిల్లాయి అనిపించిన ప్రతిసారి ఒక స్పెషల్ సాంగ్ చేసి ఆడియన్స్ ని అలరిస్తున్నారు హీరోయిన్స్. స్పెషల్ ఐటెం సాంగ్స్ విషయంలో హీరోయిన్స్ ఎవరి వెర్షన్ వారిది అన్నట్టుగా ఉంటుంది. స్టార్ క్రేజ్ ఉన్నా సరే అల్లు అర్జున్ పుష్ప 1 లో సమంత ఉ అంటావా మావా అంటూ ఓ ఊపు ఊపేసింది. పాన్ ఇండియా లెవెల్ లో ఈ సినిమా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. సమంత స్పెషల్ సాంగ్స్ చేయడం చాలా అరుదు. పుష్ప కి ఆమె స్పెషల్ సాంగ్ సూపర్ హైలెట్ గా నిలిచింది. తెలుగుతో పాటుగా కన్నడ తమిళ సినిమాల్లో కూడా స్పెషల్ సాంగ్స్ చేసింది. లేటెస్ట్ గా సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న జైలర్ సినిమాలో కూడా తమన్నా ఒక సాంగ్ తో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. రజిని జైలర్ సినిమాలో కథానాయిక కూడా తమన్నానే. ఈ సినిమా నుంచి కావాలా సాంగ్ లేటెస్ట్ గా రిలీజైంది. సినిమాలో ఇదొక స్పెషల్ సాంగ్ లానే డిజైన్ చేశారు మేకర్స్. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందించిన ఈ సాంగ్ జస్ట్ ఓకే అనిపించుకుంది. ఈ సాంగ్ లో తమన్నా ఓ రేంజ్ లో రెచ్చిపోయి నటించింది. అయితే తమన్నా ఎంత గ్లామర్ షో చేసినా పుష్ప ఉ అంటావా సాంగ్ రేంజ్ లో కావాలా సాంగ్ లేదని ఆడియన్స్ టాక్. ఉ అంటావా సాంగ్ రిలీజ్ అవడమే ఆలస్యం ప్రేక్షకులకు బాగా ఎక్కేసింది. కావాలా సాంగ్ మాత్రం తమన్నా కోసం తప్ప మిగతా ఏ యాస్పెక్ట్ లో మెప్పించలేకపోయారు. ఎలా చూసినా సరే సమంతని రీచ్ అవడంలో తమన్నా వెనకపడ్డదని చెప్పొచ్చు.

# 'నా.. నీ ప్రేమ కథ' టీజర్ లాంచ్



అముద శ్రీనివాస్ కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం 'నా.. నీ ప్రేమ కథ'. కారుణ్య చౌదరి కథానాయిక. పోత్నాక్ శ్రవణ్ కుమార్ ఎంటర్ టైన్ మెంట్స్ పతాకంపై పోత్నాక్ శ్రవణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం టీజర్ ని తెలంగాణ ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్ రావు లాంచ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..'నా.. నీ ప్రేమ కథ' చిత్రం టీజర్ అద్భుతంగా వుంది. హీరో, దర్శకుడు అముద శ్రీనివాస్ చక్కన్ని ప్రతిభ కనబరిచారు. ఈ టీజర్ ని చూస్తుంటే సినిమా ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది. సినిమాలో నటీనటులంతా మంచి ప్రతిభ కనబరిచారు. ఈ చిత్రంతో నిర్మాత పోత్నాక్ శ్రవణ్ కుమార్ కి మంచి లాభాలు రావాలి. హీరో, దర్శకుడు అముద శ్రీనివాస్ కి మంచి అవకాశాలు అందుకోవాలి. చిత్ర యూనిట్ అందరికీ శుభాభినందనాలు'' తెలిపారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.